# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం


వార్త

బుధవారం 29, అక్టోబర్ 2025 | 16 పేజీలు





## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ జితేష్ వి. పాటిల్

16వ పేజీలో...



## రూ.43 కోట్లతో విద్యుత్ అభివృద్ధి పనులకు..

# భట్టి భూమి పూజలు

### మధిరలో అండర్ గ్రౌండ్ కేబుల్ లైన్ పనులు

### ఎర్రుపాలెం, మధిర, బోనకల్‌లో ఐదు సబ్ స్టేషన్లు

### సుడిగాలి పర్యటనలో ప్రజల నీరాజనాలు

ఎర్రుపాలెం, మధిర, బోనకల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త : మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంగళవారం ఎర్రుపాలెం, మధిర, బోనకల్ మండలాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. నియోజకవర్గంలో నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా రూ 15 కోట్ల అంచనాతో సబ్‌స్టేషన్లు, మరో 28 కోట్ల అంచనా తో మధిర పట్టణంలో అంతర్గత విద్యుత్ సరఫరా కేబుల్ లైన్లో నిర్మాణం పనులకు ఆయన భూమి పూజలు చేశారు. తొలుత ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామంలో రూ.314 17 లక్షలతో చేపట్టనున్న 33/11 సబ్‌స్టేషన్‌కు ఆయన భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దళిత కాలనీవాసులు ఆయనకు తమ ఎదుర్కొంటున్న వాగు వరదనీటి సమస్యపై ఆయన దృష్టికి తీసుకురాగా, తక్షణమే స్పందించిన ఆయన సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి ఇరిగేషన్ శాఖ అధికారులకు వాగు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అంచనాలతో ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మధిర మండలానికి చేరుకున్న ఆయన మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో రూ. 297.09 లక్షలతో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పెద్ద ఎత్తున ప్రజలు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి ఊరేగింపు నిర్వహించి కార్యక్రమం స్థల వరకు తీసుకొని వెళ్లారు.

2వ పేజీలో...



## మావోయిస్టు అగ్రనేతలు చంద్రన్న, ప్రకాశ్‌లు డీజీపీ ఎదుట

# లొంగుబాటు

2వ పేజీలో...

ఎంకి పెళ్ళి.. సుబ్బి చావుకు వచ్చినట్లు ఆపరేషన్ కగార్ 2024 నుండి కేంద్ర భద్రత బలగాలు దండ కారణ్యాన్ని నలుదిక్కుల జల్లెడ పడుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్న మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ నేతలతో పాటు సాదారణ దళ సభ్యుల వరకు దండకారణ్యంలో ఊపిరి పీల్చుకోలేకపోతున్న పరిస్థితులు దాపరిం చడంతో మావోయిస్టు పార్టీలో అంతర్గత చర్చల్లో ఏర్పడ్డ విబేదాలు రెండు వర్గాలుగా విడిపోవడంతో ఆరు మాసాల కాలంలో మావోయిస్టు పార్టీకి చేతికందన్నంత నష్టం ఇప్పటికే జరిగిపోయింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి అలియాస్ దేవోజిని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియామకం చేయడంతో అంతర్గత విబేదాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయి. కొద్ది రోజుల క్రితం మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనుదాదా, తక్కల్లపల్లి వాసు దేవారావు అలియాస్ ఆశన్నలు పెద్ద సంఖ్యలో వారి అనుచర

## ఫోక్సో కేసులో 20 ఏళ్ళు కఠిన కారాగార శిక్ష

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: ఫోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫోక్సో స్పెషల్ జడ్జ. అదనపు ఛార్జ్)ఎస్ సరిత



2వ పేజీలో...

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా

# చర్యలు తప్పవు

### కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

జిల్లా ఎస్పీ ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 28 ప్రభాతవార్త




16వ పేజీలో...

# రూ 43 కోట్లతో విద్యుత్ అభివృద్ధి పనులకు.. భట్టి భూమి పూజలు



(మొదటి పేజీ తరువాయి..)

అక్కడినుండి క్యాంపు కార్యాలయానికి చేరుకున్న ఆయన తొలుత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఆ తర్వాత వారితోపాటు విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన పట్టణంలోని జిలుగుమాడు సబ్ స్టేషన్ వద్ద రూ 27.76 కోట్ల అంచనా తో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ లైన్ల ఏర్పాటు పనులకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అక్కడినుండి బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చేరుకుని గ్రామంలో రూ.297.45 లక్షలు, బ్రాహ్మణపల్లిలో రూ.250.808 లక్షలు, లక్ష్మీపురంలో రూ. 355.94 లక్షలు, సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ఇందిరా గిరి వికాసం పథకం ద్వారా సాగునీటి అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలకు సోలార్ రూఫ్ ఏర్పాటు చేసి విద్యుత్తు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు అల్పాహారం అందించనున్నామని, అంబేద్కర్ నాలెడ్జి సెంటర్లోని ఏర్పాటు చేయడం ద్వారా ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు నియోజకవర్గాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అన్ని మెటీరియల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులో ఉంచి శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు ప్రక్రియలో భాగంగా వచ్చే ఏడాది నుండి విద్య బోధన జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మధిర నియోజకవర్గం లో విద్య వైద్యం విద్యుత్ రహదారులు ఉపాధి అవకాశాల కల్పన దిశగా ప్రణాళిక యుతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యసాధనలో విద్యుత్ శాఖ కీలక భూమిక పోషిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యుత్ శాఖ ద్వారా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడంతోపాటు సమస్యల పరిష్కారానికి చొరవ చూపెట్టడం జరుగుతున్నదని, అలాగే సంస్థలో పనిచేసే అధికారులు ఉద్యోగుల భద్రత రక్షణ చర్యలు ఇతర అంశాలపై చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతిష్టాత్మకమైన ఐఎస్ఓ 2001 సర్టిఫికెట్లు లభించడం విద్యుత్ శాఖ పనితీరుకు నిదర్శనమని ఆ శాఖ అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాలలోవిద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నికోలస్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ఆదిత్య భాస్కర్, ఈ డబ్ల్యూ ఎస్ ఐడి ఎండి గణపతి రెడ్డి, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హస్త కళల శాఖ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పీడీసీఎల్ డి ఈ బండి శ్రీనివాస్, ఏడిఈ అనురాధ, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సూరంశెట్టి కిషోర్, రమణ గుప్తా, పైడిపల్లి కిషోర్లతోపాటు పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ ఇద్దరు అగ్రనేతలు చంద్రన్న, ప్రకాష్లు డిజిపి సమక్షంలో లొంగుబాటు..

### పార్టీలో ఏం జరుగుతుంది.. ? సర్వత్రా చర్చ..

ఘనంతో అటు మహారాష్ట్ర, ఇటు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ప్రభుత్వాల ముందు లొంగిపోవడంతో ఒక్కసారిగా దండకారణ్యంలో అలజడి మొదలైంది. ఇదే కోవలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అక్టోబర్ 21న మావోయిస్టు జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న, సికాస అగ్రనేత, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడైన బండి ప్రకాష్లు తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు.

చంద్రన్న కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని పెద్దపల్లి, జూల్లపల్లి మండలం వడకపూర్ గ్రామానికి చెందిన పుల్లూరి ప్రసాదరావు, అలియాస్ చంద్రన్న గత 45 సంవత్సరాలుగా నాటి పీపుల్స్ వార్ పార్టీ నేటికి మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీ అగ్రనేతగా కొనసాగుతున్నాడు. 1980 ప్రాంతంలో ఇంటర్మీడియట్ చదువుతుండగా రాడికల్ స్టూడెంట్ యూనియన్‌లో సభ్యునిగా కార్యకలాపాలు నిర్వహించి, పీపుల్స్ వార్‌లో అప్పటి ఆర్గనైజర్‌గా వ్యవహరించిన దగ్గు రాజలింగుతో చంద్రన్నకు పరిచయం ఏర్పడింది. అనంతరం మల్లోజుల కోటేశ్వర్‌రావు అలియాస్ కిషన్‌జీకి కొరియర్‌గా పనిచేస్తు, హైద్రాబాద్, కరీంనగర్ ప్రాంతాల్లో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు కొనసాగించాడు. 1980 ప్రాంతంలో జూలై మాసంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా భూపాలపట్నంలో కిషన్‌జీని పోలీసులు అరెస్టు చేసి, జగ్దల్‌పూర్ జైలులో సంవత్సర కాలం శిక్ష అనుభవించాడు. సంవత్సరం తర్వాత 1981లో పీపుల్స్ వార్ ఆవిర్భావం తర్వాత సిర్పూర్ ఏరియా కమాండర్‌గా చంద్రన్న బాధ్యతలు చేపట్టినట్లు తెలుస్తుంది. అంచలంచెలుగా ఎదిగిన చంద్రన్న 2008లో పూర్తి స్థాయిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా చేరారు. 2021జూన్‌లో తెలంగాణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన యాప నారయణ అలియాస్ హరిభూషణ్ మృతి చెందడంతో ఆయన బాధ్యతలను చంద్రన్న చేపట్టాడు. 2024 డిసెంబర్‌లో తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కమిటీ బాధ్యతలు బడే దామోదర్, అలియాస్ చొక్కారావుకు అప్పగించిన తర్వాత చంద్రన్న కేంద్ర కమిటీలో సభ్యునిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుండి కొనసాగుతూ వస్తున్న చంద్రన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు జనజీవన స్రవంతిలో కలుస్తున్నట్లు ఆయన డిజిపి ముందు లొంగిపోయారు. ఆయన మీద ఉన్న రివార్డును ప్రభుత్వం ఆయనకు అందజేసారు.

బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి కార్మిక కుటుంబంలో పుట్టిన ప్రకాష్, సిపిఐ మావోయిస్టు పార్టీలో గత 42సంవత్సరాలుగా వివిధ స్థాయిల్లో అంచలంచెలుగా పార్టీలో ఎదిగిన ప్రకాష్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యునిగా కొనసాగు తున్నాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు సిపిఐ మావోయిస్టు పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నట్లు డిజిపి శివధర్ సమక్షంలో ప్రకటించారు. 1982-84 మధ్య కాలంలో గోటు ద విలేజెస్ రాడికల్ యూనియన్ సభ్యునిగా ఆయన పోరాడి అనంతరం మావోయిస్టు పార్టీకి అనుబంధ సంస్థ అయిన సింగరేణి కార్మిక సంఘం సికాస నేతగా కోల్‌బెల్ట్ ఏరియాలో అనేక ఉద్యమాలు చేసారు. 1990లో మావోయిస్టు పార్టీలో అప్పటి పీపుల్స్‌వార్‌లో పనిచేస్తున్న హేమదుర్గఅనే సహ కామ్రేడ్‌ను ఆయన వివాహం చేసుకున్నాడు. హేమదుర్గ ఆరుమాసాల క్రితం అజ్ఞాత జీవనం వీడి కరీంనగర్ పోలీసుల ముందు లొంగిపోయారు. ప్రకాష్‌పై పలు రాష్ట్రాలలో అనేక కేసులు ఉన్నాయి.

### మావోయిస్టు ఛీఫ్ అతడే.. తిప్పిరి తిరుపతి

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి ఇంతకాలంగా ఎవరన్నది మంగళవారం తెలిపోయింది. తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ ముందు లొంగి పోయిన కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న, రాష్ట్ర నాయకుడు బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్‌లు కేంద్ర కమిటీ మావో యిస్టు కార్యదర్శి తిప్పిరి తిరుపతి నియామకం అయినట్లు వారు వెల్లడిం చారు. మావోయిస్టు పార్టీలో అంతర్గత చీలికలు నిజమేనని, వారివురు స్పష్టం చేసారు. చీలిన వర్గాలది ఎవరి సిద్దాంతం వారిదేనని వారు పేర్కొన్నారు. కానీ, మావోయిస్టు పార్టీ సిద్ధాంతం ఓడిపోలేదన్నారు. ప్రస్తుత పరిస్థితులు అనారోగ్య కారణాల వల్లనే తాము జనజీవన స్రవంతిలో కలుస్తున్నట్లు వారు వెల్లడించారు. తాము ఇప్పటికి కేంద్ర కమిటీ నాయకుడిగా నియామకమైన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీకే తమ మద్దతు ఇస్తామని లొంగిపోయిన ఇరువురు నేతలు వెల్లడించారు. మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సోను, తక్కల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్నలను తాము విబేదిస్తున్నట్లు ప్రసాద్‌రావు, ప్రకాష్‌లు డిజిపి ముందు వెల్లడించారు. ఏదిఏమైనప్పటికి దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ వల్ల లంకను ఆంజనేయుడు తన తోక నిప్పటించినట్లు కగార్‌ను మొదలుపెట్టడంతో దండకారణ్యం నిప్పుల కుంపటిగా మారిపోయింది. ఇంక ఏం జరుగుతుందోనన్న ఆలోచనలతో ప్రజలు సర్వత్ర చర్చించుకుంటున్నారు.

## ఫోక్సో కేసులో 20 ఏళ్ళు కఠిన కారాగార శిక్ష

(మొదటి పేజీ తరువాయి..)

మంగళవారం తీర్పు చెప్పారు. మణుగూరు మండలం, వాగు మల్లారం కు చెందిన యువతి తన ఫిర్యాదులో మైనర్ అమ్మాయిని మణుగూరు మండలం జానం పేట కు చెందిన గాడిద శ్రీనివాస్ పై 2024 /06/12వ తేదీన అఘాయిత్యం చేయగా పోలీస్ వారికి మణుగూరు పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా ఇన్స్పెక్టర్ సతీష్ కేసు నమోదు చేసుకోగా, సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ బి రవీందర్ రెడ్డి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 11 మంది సాక్షులను విచారించారు. శ్రీనివాస్ పై నేరం రుజువు కాగా 20 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయల జరిమానా జరిమానా చెల్లించనీ యెడల ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ సయ్యద్ అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) అశోక్ లు సహకరించారు.

## విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని.. అందుకోసం నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం ఉన్నతమైన చదువుతోపాటు మెరుగైన పౌష్టికాహారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. జనగామ జిల్లా లింగాలఘణపూర్‌లోని కేజీబీవీ విద్యార్థులకు మంగళవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా చేతుల మీదుగా ట్రంకు పెట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను పరిగణిస్తూ ట్రంకు పెట్టెలను పంపిణీ చేస్తున్నామన్నారు. దీని ద్వారా ఎవరి వస్తువులు వారు వేర్వేరుగా, భద్రంగా పెట్టుకోవచ్చాన్నరు. పదవ తరగతి విద్యార్థులు ఒక ప్లాన్ ప్రకారంగా ప్రిపేర్ కావాలాన్నారు. అలాగే దిక్సూచి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ హెల్త్ కార్డు ఇచ్చామని, దానిలో నమోదు చేసిన పరీక్షలన్నీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు తమ ఆరోగ్యాన్ని కుడా కాపాడుకోవాలన్నారు. పరీక్షలలో వచ్చిన రిపోర్ట్‌లకి అనుగుణంగా మెడికల్ అధికారులు ఇచ్చిన మందులను వాడాలన్నారు. తల్లిదండ్రులకు హెల్త్ కార్డులనుచూపించిమీ ఆరోగ్యం మీద వారికి అవగాహన కల్పించాలన్నారు.

**- నెల్లుట్లలోని ధాన్యం కొనుగోలు కేంద్రం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..:**

లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్లలోని పీఏసీఎస్ ధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, సరిపడా టార్పాలిన్‌లు, తేమకొలిచే యంత్రాలు సమకూర్చామన్నారు. కొనుగోలు అయిపోయిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాగ్‌చేసి మిల్లుకు తరలిస్తున్నారన్నారు. తుఫాను నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరించినందున రైతులు అందుకు అనుగుణంగా వరి కోతలను చేసి కొనుగోలు సెంటర్‌లకు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ రవీందర్, జీసీడీవో గౌసియా, స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## భాషాపరమైన నైపుణ్యాలు పెంపొందించే దిశగా ఉండాలి

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28 ప్రభాతవార్త :

నూతన పాఠ్యక్రమం విద్యార్థుల ఆలోచన, సృజన, బాష పరమైన నైపుణ్యాలు పెంచేదిశగా ఉండాలని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆంగ్ల విభాగ అధిపతి డాక్టర్ ఆర్.మేఘనారావు అధ్యక్షతన ఇంగ్లీష్ విభాగ సెమినార్‌హాల్‌లో ఏర్పాటు చేసినడిపార్ట్ మెంటల్ కాన్ఫరెన్స్‌లో" వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆంగ్ల విభాగం సెమినార్ హాల్‌లో అండర్ గ్రాడ్యువేట్ విద్యార్థుల కోసం రూపొందించిన కొత్త పాఠ్యపుస్తకాన్ని ఆవిష్కరించారు. కృత్రిమా మేధాయుగంలో సాఫ్ట్ స్కిల్స్ పాత్రను మరువకూడదు అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ ప్రాక్టీసు ద్వార మాత్రమే ఆంగ్ల బాష పై భయం వెళ్లగలుగుతుందన్నారు.

## రమణమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



*తల్లాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

తల్లాడ మాజీ ఎంపిటిసి సరికొండ రమణమ్మను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె హోటల్‌కు వెళ్ళి ఆమె యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, హోటల్‌ను కలియదిరిగారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అయిన ఆమె కోడలు సరికొండ లక్ష్మీపద్మావతి, జక్కంపూడి కిషోర్, కాపా సుధాకర్, మూకర ప్రసాద్, బండి దాసు, తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్య యత్నం..





*పాల్వంచ రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

ఫ్యాన్ కు ఉరి వేసుకొని పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పాల్వంచ నవభారత్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థిని తరగతి గది తలుపులు మూసివేసి జరిగినది స్థానిక నవభారతలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ఓ విద్యార్థి తరగతి గదిలో కలకలం సృష్టించింది. పాఠశాలలో అందరూ ప్రార్థన చేస్తున్న సమయంలో ఏం జరిగిందో ఏమో తెలియదు గానీ అందరూ పరుగులు తీశారు తరగతి గదిలో విద్యార్థిని ఆత్మ హత్యకు పాల్పడుతున్న విషయం గ్రహించిన తోటి విద్యార్థులు ఉపాధ్యాయు లు అందరూ కలిసి ఆమెను రక్షి ంచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఎట్టకేలకు తలుపులు పెద్దలు కొట్టి ఆమెను సేఫ్ చేశారు. ఉదయం సమ యంలో పదవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి ఆకస్మాక తరగతి గదిలో నుంచి తలుపులు మూసివేసి ఉరివేసుకోవటానికి గమనించిన ఉపాధ్యా యురాలు వెంటనే గది గది తలుపులు బద్దలు కొట్టి విద్యార్థిని కాపాడి హుటాహుటిన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. విలేకరుల గురుకుల పాఠశాల వద్దకు వెళ్లగా విద్యార్థి తల్లిదండ్రులు భిన్న కథనాలుగా విద్యార్థిని ఆత్మహత్యకు కారణాలు తెలియపరుస్తున్నారు. మానసిక వేదనకు గురై ఆత్మహత్యకు దారితీసిందని అంటున్నారు. మరి కొంతమంది ఇంటర్ చదువుతున్న విద్యార్థిని మరియు 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని మధ్య తలెత్తిన గొడవ కారణం చేతనే మనస్థాపానికి గురైన విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపణలు వస్తున్నాయి. ఆవేదనకు గురైన విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిందని అనుకుంటున్నారు. ఇంతకు ఆ పాఠశాలలో ఏం జరుగుతుంది ఇలా ఎందుకు జరుగుతుంది అని గతంలో కొందరు విద్యార్థులు రాత్రి సమయాల్లో గోడ దూకి పారిపోవడం జరిగినది పోలీసు వారి సహాయంతో పారిపోయిన విద్యార్థుల్లో తీసుకొచ్చి అప్పజెప్పిన సంఘటన మరువక ముందే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడటం జరిగినది. ఉన్నత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా... సదరు విద్యార్థిని ఉరి వేసుకున్న విషయం చూసి విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఆమెను రక్షించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం ఆమె అక్క కూడా ఇక్కడే చదువుతుండడంతో ఆమె ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాము తన తల్లిదండ్రులు గొడవ పడటం వలన ఉరి వేసుకున్నట్లు తెలిపారు అనంతరం తాసిల్దార్ ఎస్సై కలిసి సదరు విద్యార్థినికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆ కౌన్సిలింగ్లో కూడా తన తల్లిదండ్రులు గొడవపడటం కారణంగానే తాను ఈ పనికి పాల్పడినట్లు తెలిపింది అంతేగాని సదర విద్యార్థినిపై ఎలాంటి ఒత్తిడి గాని ఎవరు వేధింపులు చేయడం కానీ జరగలేదు.

## 15 వేల విలువైన మద్యం, గుట్కాలు సిజ్

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో లక్షీ ్మదేవిపల్లి పోలీసులు చైతన్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి లక్షి ్మదేవిపల్లి బావార్చి కూడలిలో పాన్ షాప్ లలో చైతన్యం తనిఖీ లలో భాగంగా సుమారు 15 వేల విలువైన మద్యం, గుట్కాలను సిజ్ చేశారు. ఈ సందర్భంగా షాపుల యజమానులు, స్థానికులకు అవగాహన కల్పించారు.

## అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య.

*తిరుమలాయపాలెం, (అక్టోబర్ 28) ప్రభాత వార్త)*

మండల పరిధిలోని యువ రైతు అప్పుల బాధ తాళలేక బాలత్మరణాన్నికి పాల్పడ్డాడు. వ్యవసాయంలో దిగుబడి రాక ప్రతి ఏటా వేసిన పంటలపై నష్టం రావడంతో అప్పులు పెరిగి ఒత్తిడికి లోనై మంగళవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని రఘునాధపాలెం గ్రామానికి చెందిన గౌని లింగరాజు (28) తనకున్న భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న తరుణంలో, ప్రతి ఏటా పంట దిగుబడి రాక అప్పుల భారం పెరగడంతో మంగళవారం గడ్డి మందు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఖమ్మంలో ఓ సర్కార్ దవఖానలో చూపిస్తా అందిస్తుండగా, బుధవారం మరణించి మరణించినట్లు వారు తెలిపారు తండ్రి వెంకన్న గతంలోనే మరణించడంతో లింగరాజు కుటుంబం బాధ్యతలు మొత్తం తనపై వేసుకొని కుటుంబ సభ్యులను పోషిస్తున్న తరుణంలో లింగరాజు ఆత్మహత్య చేసుకోని మరణించడంతో కుటుంబానికి ఉన్న ఒక్క ప్రత్యేక కూడా కోల్పోయారని గ్రామస్థులు తెలిపారు. లింగరాజు మరణంతో కుటుంబ సభ్యుల కన్నీళ్లు చూసి గ్రామస్తులు కన్నీటి పర్వతమయ్యారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



*తల్లాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

తల్లాడ తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డిని మంగళవారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఇటీవలే తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్‌రెడ్డిని కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, జక్కంపూడి తనయుడు జక్కంపూడి కిషోర్ తహశీల్దార్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూ భారతి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేయడం జరుగుతుందని, సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కటికి కిరణ్‌కుమార్, షేక్ జమాల్, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

## మహిళకు లబ్ది జరిగితే కుటుంబానికి దక్కినట్లే

### - ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

*తల్లాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



కుటుంబంలో ఓ మహిళకు సంక్షేమ పథకం వర్తిస్తే ఆ కుటుంబం ఆర్థిక ప్రగతి సాధిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం రైతు వేదికలో 36 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం తహశీల్దార్ టి.



కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అనేక బృహత్తర కార్య క్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఏదో ఒక రూపేణా ఈ రెండు సంవత్సరాల్లో ప్రతి కుటుంబానికి లబ్ది జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం రైతులకు ఋణమాఫీ, సన్న వడ్లకు బోనస్, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు ఆ కుటుంబాలకు భరోసా కల్పించడంలో కూడా ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏనుగు సురేష్‌బాబు, ఎస్సై ఎన్. వెంకటకృష్ణ, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, సొసైటీ చైర్మన్లు తూము వీరభద్రరావు, దిరిశాల నరసింహారావు, జక్కంపూడి కిషోర్, గోవిందు శ్రీను, గుర్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఆమె కార్యకర్తలు, నాయకులు, అధికారుల సమక్షంలోనే కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## క్షణాల్లో కారు దగ్ధం



*దమ్మపేట రూరల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని బాలాజీ సెంటర్ నాలుగో వీధిలో కారు పార్కింగ్ చేస్తుండగా కారులో పొగలు వ్యాపించి క్షణాల్లో కారు దగ్ధమైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కారు పార్కింగ్ చేస్తుండగా క్యాబిన్లో పొగలు వచ్చాయని, డ్రైవర్ అప్రమత్తమై కారు ఆపిన వెంటనే క్షణాల్లో మంటలు వ్యాపించి కారు దగ్ధం అయిందన్నారు. ఈ సంఘటనతో ఒక్కసారిగా స్థానికులు భయభ్రాంతులకు గురయ్యామని వెనువెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించామన్నారు. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ తో సంఘటన స్థలానికి చేరే లోపు కారు పూర్తిగా మంటల్లో దగ్ధంఅయింది. ఈసంఘటనలో ఎటువంటి ప్రాణనాష్టం జరగలేదు.

## వ్యక్తికి ఏడాది జైలు శిక్ష

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

అన్నపురెడ్డి మండలం బుచ్చన్నపేట గ్రామానికి చెందిన టి .వెంకటేశ్వర్లు 2022 అక్టోబర్ 30 న తన ఫిర్యాదులో తన కూతురైన తన మైనరు కూతురిపై అన్నపురెడ్డి పల్లె మండలం మర్రిగూడ ము చెందిన కాకా వీర రాఘవులు 2022 అక్టోబర్ 22 న తన ప్రత్తి చేనులో శారీరకంగా వంచన చేస్తుండగ చుట్టుపక్కల పత్తి చేనులో వారు అడ్డుకొని, మర్రి గూడెం పెద్ద మనిషికి చెప్పి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారని అక్కడ విచారణ జరగలేదని, తన మైనర్ కూతురు తీవ్ర మనస్థాపం చెంది 29 అక్టోబర్ 2022 న పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నదని, అన్నపురెడ్డి పల్లి పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి హెడ్ కానిస్టేబుల్ జి .పుల్లారావు కేసు నమోదు చేసుకోగా అప్పటి ఇన్స్పెక్టర్ జే. వసంత కుమార్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జి షీట్ దాఖలు చేశారు.కోర్టులో 17 మంది సాక్షుల విచారించిన అనంతరం కాక వీర రాఘవులు పై నేరం ఋజువు కాగా ఒక సంవత్సరం జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు .అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు నిర్వహించగా కోర్టు నోడల్ ఆఫీసర్ డి రాఘవయ్య కోటిలైజర్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. బి . కిషోర్ లు సహకరించారు.

## పోక్సో కేసులో 20 ఏళ్ళు కఠిన కారాగార శిక్ష.

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఫోక్సో స్పెషల్ జడ్జ. అదనపు ఛార్జ)ఎస్ సరిత మంగళవారం తీర్పు చెప్పారు. మణుగూరు మండలం, వాగు మల్లారం కు చెందిన యువతి తన ఫిర్యాదులో మైనర్ అమ్మాయినీ మణుగూరు మండలం జానం పేట కు చెందిన గాడిద శ్రీనివాస్ పై 2024 /06/12వ తేదీన ఆగాయిత్యం చేయగా పోలీస్ వారికి మణుగూరు పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా ఇన్స్పెక్టర్ సతీష్ కేసు నమోదు చేసుకోగ, సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ బి రవీందర్ రెడ్డి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 11 మంది సాక్షులను విచారించారు. శ్రీనివాస్ పై నేరం రుజువు కాగా 20 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయల జరిమానా జరిమానా చెల్లించనీ యెడల ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ సయ్యద్ అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) అశోక్ లు సహకరించారు.

## డ్రంక్ డ్రైవ్ ఆరుగురికి రెండురోజులు జెలు శిక్ష

*దమ్మపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

పోలీస్ వాహన తనిఖీల్లో పట్టుబడిన ఆరుగురికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ దమ్మపేట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారు. డ్రంక్అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని కోర్టుకు హాజరు పర్చగా మంగళవారం జడ్జిభవాని విచారణ జరిపి ఆరుగురికి రెండు రోజులు జైలు శిక్ష, ఒక్కొక్కరికిరూ.1000 జరీమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డిమాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవనిహెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నియమ నిబంధనలు పాటించి సురక్షి తంగా ప్రయాణించాలని సూచించారు.

# రహదారికి తాత్కాలిక మోక్షం

**- ఎట్టకేలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన ఆర్అండ్‌బీ శాఖ**

**- పూర్తిస్థాయిలో రహదారి నిర్మాణం చేపట్టాలని, మండల ప్రజలు, వాహనదారుల డిమాండ్**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండలంలో ఉన్న రాష్ట్రీయ రహదారులు, జాతీయ రహదారులు గుంతలమయం కావడం తో పలుమార్లు ప్రభాత వార్త దినపత్రిక లో కథనాలు ప్రచురించాం. ప్రతిపక్ష పార్టీలు సెల్ఫీల తో నిరసనలు నిర్వహించారు. పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆర్ అండ్ బి శాఖ అధికారులకు చరవాణిలో ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఇటీవల జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న రహదారులలో ఉన్న గుంతలను పూడ్చాలని ఆదేశించారు.దీంతో తాత్కాలికంగా రహదారి మరమ్మత్తుల చేపట్టారు. కాగా ఈ మరమ్మత్తుల్లో భాగంగా ఆర్ అండ్ బి శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు దగ్గరుండి పర్యవేక్షి స్తున్నారు.



కాంట్రాక్టర్ మానవత్వంతో వ్యవహరిస్తూ గోతులను బ్లేడు ట్రాక్టర్ తో చదును చేయించి వెడ్ మిక్స్ ను మనుషులతో పోయిస్తున్నారు. అలాగే బ్లేడు ట్రాక్టర్ తో వెడ్ మిక్స్ సరిచేసి వాహన రాకపోకలకు వీలుగా వెడల్పు చేస్తున్నారు.రోలర్ ని ఉపయోగించి చదును చేయించడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు తాము నిత్యం తిరిగే రహదారికి మోక్షం కలిగిందని తాత్కాలిక మరమ్మతులైన చేపడుతున్నారని సంతోషిస్తున్నారు. పూర్తిస్థాయిలో రహదారి నిర్మాణం చపట్టాలని మండల ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# దుమ్ముగూడెంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం లక్ష్మీ ృనగరం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల ఈ సందర్భంగాఅధ్యక్షులు లంక శ్రీనివాసరావు ( అబ్బులు) కేక్ కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు, పొంగులేటి అభిమానులకు మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం మాజీ జడ్పిటిసి అన్నే సత్యనారాయణమూర్తి ( సత్యాలు), మాజీ సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు (శివాజీ ),దుమ్ముగూడెం సేవాదళ్ మండల అధ్యక్షులు కొమ్ము



రంజిత్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, తోట రమేష్, మోతుకూరి శ్రీకాంత్, బొల్లి శేఖర్, పోడియం సుబ్బారావు, జెట్టి రామకృష్ణ, అయ్యప్ప రెడ్డి శ్రీధర్, పాయం వెంకటేశ్వర్లు, అల్లాడి వెంకటేష్, ఎస్కే ఖాదర్ పాషా,లంకా ప్రసాద్, జీలకర్ర వెంకటేశ్వరరావు, మద్ది శీను, మట్ట శేఖర్, యంబడి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**- ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోండి**

**- తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ వంశీ క్రష్ణ**

బూర్గంపహాడ్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో తాలూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నేడు మండల పరిధిలోని 20 లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్టు డైరెక్టర్ వల్లూరుపల్లి వంశీకృష్ణ మంగళవారం ఓ



ప్రకటనలో తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలతో నిపుణులైన వైద్య బృందంతో ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఇరవెండి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈ ఉచిత శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హలో ఆదివాసి...చలో ఏటూరు నాగారం

**- నవంబర్ 3న ఐటిడిఏ ముట్టడికి కదలండి: మల్లుదొర**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

నవంబర్ 3న ఏటూరు నాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి ఆదివాసి కోయ సమాజం పాల్గొనాలని దుమ్ముగూడెం మండల ఆదివాసి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర కరపత్రాలను ఆవిష్కరించారు. చట్టబద్ధతలేని లంబాడీలను దొడ్డి దారిన ఎస్టీ రిజర్వేషన్ ఫలాలు దోచుకుంటున్న వలస లంబాడీలను ఎస్టీ రిజర్వేషన్ నుండి తొలగించాలని, ఆదివాసి సమాజానికి జరుగుతున్న అన్యాయం పై న్యాయ పోరాటం చేయాల్సిన పరిస్థితి ఉందని, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు పరచాలని



అధికారులతో పోరాటం చేయాలని, ఇందుకోసం ప్రతి ఒక్క ఆదివాసీలు కొమరం భీమ్ ఆశయంతో నడుం బిగించి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కురసం వెంకటేశ్వరరావు, కనితి సత్తిబాబు,జేఏసీ నాయకులు తెల్లం రామకృష్ణ, రేసు ఆదినారాయణమూర్తి, నరసింహారావు, వరుస ముద్ద రాజు,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు నూతన మండల కన్వీనర్‌గా కొమరం చంటి ఎన్నిక

దుమ్ముగూడెం ప్రభాతవార్త :


సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ ) నాలుగవ మండల మహాసభ అమరజీవి కామ్రేడ్ ఎలమంచి సీతారామయ్య భవన్ నందు మంగళవారం జరిగింది. ఈ మహాసభలో నూతన మండల కన్వీనర్ గా కొమరం చంటి, మండల కమిటీ సభ్యులుగా 17 మంది కమలాదేవి, కృష్ణవేణి నరేష్, వెంకటేష్, కుమారి, చిన్నక్క, శిరోమణి, నర్సు, ప్రకాష్,సాయి చందు, సమ్మక్క శ్రీను,మంగయ్య, నగేష్, జానకిలను ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ తెలిపారు.

# మావోలు అమర్చిన ఐఈడి నిర్వీర్యం

**చర్ల ప్రభాతవార్త:** చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లాలోని ఫుల్బాగడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫుల్బాగడిబడేశెట్టి రహదారి వెంబడి, భద్రతా దళాలకు హాని కలిగించే ఉద్దేశ్యంతో మావోయిస్టులు అమర్చిన సుమారు 40 కిలోల బరువున్న ఐ ఈ డి బాంబును భద్రతా దళాలు స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే సురక్షి తంగా నిర్వీర్యం చేశాయి. ఎటువంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదు.సంఘటన జరిగిన ప్రదేశం చుట్టూ భద్రతా దళాలు ముమ్మర సోదాలు నిర్వహిస్తున్నాయి.సంఘటనకు



సంబంధించి మరిన్ని చట్టపరమైన చర్యలను భద్రత బలగాలు తీసుకుంటున్నారు.ఐఇడి బాంబు రికవరీ మరియు నిర్మూలనలో జిల్లా పోలీసులు మరియు 159 బెటాలియన్ సిఆర్పిఎఫ్ కీలక పాత్ర




# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

భద్రాచలం (టౌన్) ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని గోల్డ్ స్మిత్ కాలనీలో గల శ్రీ గోవింద సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో అర్చకుని నివాస గృహం కొరకు ఆలయ కమిటీ సభ్యులు నిర్మాణం తలపెట్టగా... కమిటీ సభ్యుడు అనుగోజు నరసింహ చారి ముందుకు వచ్చి రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నరసింహ చారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు అనుగోజు నాగభూషణ చారి, హరినాథ్,బొద్దోజ శ్రీను, బండారు రమణయ్య, ఆకుల రామారావు, సప్పిడి సత్యనారాయణ,కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అను గోజు మధు, ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, ఇల్లా సత్యనారాయణ, కడార్ల రాము,ఇల్లా దుర్గారావు, అరటి కట్ల రాము,వేల్పుకొండ సత్తిబాబు, నరసింహ చారి కుమారులు అను గోజు వినోద్ కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కు పత్రాలు రాని పోడు సాగుదారులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

సిపిఐ(ఎం) పార్టీ మాస్ లైన్ లో భాగంగా పెద్ద నల్లబెల్లి పంచాయతీ సంగెం గ్రామంలో కొన్నే రాములు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం, గ్రామంలోని సమస్యల పరిశీలన జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ... గతంలో పోడు భూముల పట్టాలిచ్చినప్పుడు వివిధ సమస్యల కారణంగా పోడు పట్టాలు రాని పోడు సాగుదారులందరికీ తక్షణమే ప్రభుత్వం పోడు పట్టాలు ఇవ్వాలని, 2004 లో ఎంపీగా ఎన్నికైన మీడియం బాబురావు నాయకత్వంలో యూపీఏ వన్ ప్రభుత్వం లో సాధించిన అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ పథకం అమలులో ఉన్న లోపాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి గ్రామాలను ఖాళీ చేపించి కార్పొరేట్ కంపెనీలు కట్టబెట్టేందుకు ఉన్న శ్రద్ధ తరతరాలుగా పోడు సాగు చేస్తున్న ఆదివాసి రైతులకు ఇచ్చేందుకు ప్రభుత్వాలు ఏమాత్రం సుముఖంగా లేవని,దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ఈ పథకానికి నిధులు కేటాయింపును క్రమం క్రమంగా కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తుందని విమర్శించారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతంలోని చిన్న కారు రైతులు, వ్యవసాయ కార్మికులు నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగు చేసుకుంటూ హక్కుపత్రాలు రాని సాగుదారులందరికీ పోడు పత్రాలు ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంతవరకు చాలామందికి రేషన్ కార్డులు రాలేదని వారందరుకి కూడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరావు, ఉబ్బ నాగరాజు, మడకం జోకయ్య, సోయం సమ్మయ్య, సోయం విజయలక్షి ్మ, రామకృష్ణ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.






# సదరం క్యాంపును పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):

కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపులో దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్‌లైన్ దరఖాస్తుల ఎంట్రీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. దివ్యాంగులు ఆసుపత్రికి వచ్చిన క్రమంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను, సేవల లభ్యతను, నిర్ధారణకు ఉపయోగిస్తున్న పరికరాల పనితీరును కలెక్టర్ సమీక్షి ంచారు. కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు మరియు సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డులు తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా గుర్తింపు పొందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా వంటి రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని పేర్కొన్నారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు. పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు, వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు అది బలమైన ఆధారంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వైద్య నిపుణులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

చండ్రుగొండ ప్రభాతవార్త



రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం చండ్రుగొండలో గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, సారేపల్లి శేఖర్, ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని భారీ కేకును కట్ చేసి మంత్రి పొంగులేటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ భోజ్యానాయక్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, ఉపతల ఏడుకొండలు నాయకులు గాదె శివ ప్రసాద్, బొర్రా సురేష్, గుగులోత్ బాబు, ఎస్డి రసూల్, సంకా శంకర్, నల్లమోతు రమణ, కిరణ్ రెడ్డి, ఎస్.కె ఇమ్రాన్, వసీం, చిన్నంశెట్టి మహేష్, చాపలమడుగు లక్ష్మణ్, భద్రయ్య, బన్నె నాగరాజు, ఆర్కే నాయుడు, వై శివ, సంఘెపు చంద్రరావు, రాంబాబు, చేకూరి ప్రసాద్, కుక్కమూడి తిరుపతి, ఇస్లావత్ రుక్మిణి, బదుగు కృష్ణవేణి, బదుగు శంకర్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరించాలి

కొత్తగూడెం, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):

రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం లోని కృషి విజ్ఞాన కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన కేంద్రంలో చేపడుతున్న నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, భూసార పరీక్షా కేంద్రం కార్యకలాపాలు, సమగ్ర వ్యవసాయ నమూనా యూనిట్లను సమీక్షి ంచారు. కేంద్రంలోని పరిశోధన, శిక్షణ కార్యక్రమాలు, రైతు అవగాహన కార్యక్రమాలపై శాస్త్రవేత్తలతో చర్చించి, రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ జిల్లా వ్యాప్తంగా రైతులకు అందిస్తున్న సాంకేతిక మార్గదర్శకత, పంటల విస్తరణ కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ పథకాల అనుసంధానం, శిక్షణ కార్యక్రమాలపై కలెక్టర్ కి సమగ్రంగా వివరించారు. అనంతరం గిరిజన ఉపాధి పథకం కింద కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇల్లందు మండలంలోని పోపెల్లి గ్రామానికి చెందిన రైతులతో ముచ్చటించి, పట్టుపురుగుల పెంపకం, విప్పపువ్వు సాగు, సమగ్ర వ్యవసాయం పద్ధతులు వంటి ఆధునిక వ్యవసాయ విధానాలపై వారికి అవగాహన కల్పించారు. రైతులు ఆధునిక పద్ధతులను అవలంబిస్తే పంటల దిగుబడి పెరుగుతుందని, ఆదాయం కూడా పెరుగుతుందని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ.. కృషి విజ్ఞాన కేంద్రాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రైతులకు శాస్త్రీయ అవగాహన, సాంకేతిక సహాయం, మరియు సమగ్ర వ్యవసాయ పద్ధతుల ప్రచారం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడంలో ఈ కేంద్రాల పాత్ర అత్యంత ప్రాముఖ్యమైనది అని పేర్కొన్నారు. తరువాత కలెక్టర్ కృషి విజ్ఞాన కేంద్రంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, భవిష్యత్ ప్రణాళికలు, విత్తనోత్పత్తి క్షేత్రాలు, మరియు రైతు మద్దతు సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన భూసార పరిశీలన సదుపాయాలు విస్తరించాలి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంట రకాలను అభివృద్ధి చేయాలి, మరియు రైతులకు సాంకేతికత చేరే విధంగా డిజిటల్ అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ చేతులమీదుగా గిరిజన రైతులకు తార్పాలిన్లు మరియు వ్యవసాయ ఉపయోగ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమం లో శాస్త్రవేతలు డాక్టర్. హేమ శరత్ చంద్ర, బి. శివ, రైతులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భాగం నారాయణను పరామర్శించిన కూనంనేని

చుంచుపల్లి, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):

మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలోగల,రాంనగర్ సిపిఐ పార్టీ నాయకుడు భాగం మహేశ్వరావు తండ్రి, సీనియర్ అథ్లెటిక్ క్రీడాకారుడు భాగం నారాయణ ఆరోగ్యం బాలేదు అన్న విషయం తెలిసి వెంటనే మంగళవారం వారి ఇంటి వద్దకు వెళ్లి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పరామర్శించారు. భాగం నారాయణ సీనియర్ క్రీడాకారుడు అథ్లెటిక్స్ విభాగం నందు వాకింగ్ లో అంతర్జాతీయ స్థాయిలో మన ఇండియా తరుపున చైనాలో జరిగిన వాకింగ్ కంపిటేషన్ నందు రెండో స్థానం సాధించడం జరిగినది ఎమ్మెల్యేతో పాటు సిపిఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్. కె సాబీర్ పాషా,జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి,జిల్లా కార్యవర్గ సభ్యులు శాలిగంటి శ్రీనివాస్,ఎన్. కె నగర్ మాజీ ఉపసర్పంచ్ యాంత్ర మహేష్ ,సిపిఐ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎండీ బాబ్జి , ఏ ఐ వై ఎఫ్ నాయకులు కోడూరి నగేష్,సిపిఐ నాయకులు భాగం అప్పారావు,భాగం మాధవ రావు,భాగం కృష్ణ,పొదెల ఎల్లాద్రి,నల్ల వేణు,హలీం, వెంకట్, షాఫీ, కృష్ణ, పాపారావు , జగన్, పురుషోత్తం,తాళ్లూరి మణిదీప్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయానికి గ్లాస్ నోటీస్ బోర్డ్ వితరణ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):

గత కొంతకాలం క్రితం పదవీ విరమణ పొందిన గ్రంథాలయ గ్రేడ్ 2 ఉద్యోగి అమరేంద్ర కోటేశ్వరరావు జిల్లా గ్రంథాలయానికి గ్లాస్ నోటీస్ బోర్డ్ వితరణగా అందజేశారు. ఆ నోటీస్ బోర్డును మంగళవారం గ్రంథాలయ చైర్మన్ వీరబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ... గ్రంథాలయములో గ్రేడ్ 2 గ్రంథ పాలకుడిగా విధులు నిర్వహించి అనేకమంది పాఠ కులు, విద్యార్థులకు సేవలందించిన కోటేశ్వరరావు పదవీ విరమణ అనంతరం కూడా గ్రంథాలయం పై ఉన్న మక్కువతో 5000 రూపాయల విలువచేసే నోటీస్ బోర్డును అందించడం వారి ధాతృత్వానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి ఉద్యోగులు చేసే కార్యక్రమాలు సమాజంలో పలువురికి ఆదర్శంగా నిలవడంతో పాటు విలువలను మరింత పెంచుతాయని చెప్పారు. గ్రంథాలయానికి తన వంతు సహకారాన్ని అందించిన అమరేంద్ర కోటేశ్వరరావును చైర్మన్



అభినందించారు. అదేవిధంగా జిల్లా గ్రంథాలయంలో చదివి గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించి సెక్రటేరియట్ లో విధులు నిర్వహిస్తున్న భూక్య రమేష్ రూ. 8 విలువచేసే బోర్డును వితరణగా ఇవ్వడం సంతోషకరమని, చైర్మన్ వీరబాబు భూక్య రమేష్ ను సైతం అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల యూత్ కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్, రిటైర్డ్ గ్రంథపాలకుడు కోటేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# రేపు ఆర్చరీ సబ్‌జూనియర్ జిల్లా స్థాయి సెలక్షన్ ట్రైల్స్

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):

ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అద్వర్యంలో సబ్‌జూనియర్ బాల బాలికల విభాగాల్లో జిల్లా స్థాయి సెలక్షన్ ట్రైల్స్ పాల్వంచ మండలం స్థానిక కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో ఈ నెల అనగా 30వ తేదీ గురువారం ప్రారంభించడం జరుగుతుంది. ఈ పోటీల్లో ఎంపికైన అర్చరీలు తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ మినీ అర్చరీ ఛాంపియన్షిప్ నంది ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరుపున పాల్గొంటారు. పోటీలో పాల్గొనే వారు బుధవారం లోపు ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ వాట్స్ గ్రూపులో ఎంట్రీ నమోదు చేసుకోవాల్సిందిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట శంకరయ్య సూచించారు. మరింత సమాచారం కోసం జి. మారప్ప,కోచ్ 9398284976, కె. కళ్యాణి, కోచ్ 9515723780, పి. నగేష్ 9570316729 సంప్రదించాలని అన్నారు.

# ప్రజల సేవ కోసం పరితపించే వ్యక్తి మంత్రి పొంగులేటి

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 28

:ప్రజలకు సేవ చేసేందుకు నిరంతరం పరితపించే వ్యక్తి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానుల సమక్షంలో పొంగులేటి జన్మదిన కేకును ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయం ముందు అభిమానులు ఉత్సాహంగా బాణాసంచా కాల్చారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బుల్లెట్ వాహనాన్ని ముందుండి నడుపుతూ ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవతో పాటు అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం మంత్రి పొంగులేటి అహర్నిశలు పాటుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుద్దుకూరు మధుసూదన్ రావు, మల్లెల నాగేశ్వరరావు, చౌడం నరసింహారావు, చావా వెంకట రామారావు, సపావట్ నరేష్, అల్లాడి లింగరావు, దుద్దుకూరు సుమంత్, కంచర్ల హరీష్, బానోతు జగన్, బానోతు శాంతిరాం, కిషన్ నాయక్, కొదుమూరు కోటేశ్వరరావు, కొలిపాక వెంకటేశ్వర్లు, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, రామిశెట్టి నాగేశ్వరరావు, మోదుగు రామకృష్ణ, ఉసికెల నరసింహారావు, గోప్ప రామకృష్ణ, హలావత్ రఘు, లచ్చు నాయక్, మెంతుల కృష్ణ, భీమారావు, అనంతరామయ్య పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కొదమసింహంను పరామర్శించిన గెంటేల...

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ అధ్యక్షులు, భద్రాచలం రోడ్డు టు కొవ్వూరు రైల్వే లైన్ ఉద్యమ కమిటీ చైర్మన్ అనేక సంవత్సరాలుగా పోరాడి బిజెపి ద్వారా రైల్వే లైన్ సాధించిన సాధకుడు అఖిలపక్షంతో కలిసి అనేక పోరాటాలు చేసి సాధించిన మహోన్నతమైన వ్యక్తి కోదవంని ంవారం పాండురంగచార్యులు అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ప్రొస్టేట్ గ్రంధి ఆపరేషన్ డాక్టర్ గురునాథ రావు ఖమ్మం హాస్పటల్ ఉన్న ఆయనను ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు గెంటేల విద్యాసాగర్ రావు పరామర్శించటం జరిగినది.



## స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తు స్వీకరణ...

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

స్వచ్ఛంద సంస్థల ద్వారా నడపబడుతున్న హోమ్స్ డి.డి.ఆర్.ఎస్ (దీన్ దయాళ్ రిహాబిలిటేషన్ సెంటర్ ) , ఐ.పి.ఓ.పి. (ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఫర్ ఓల్డర్ పర్సన్స్ ) , డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ మొదలైన వాటిని నిర్వహిస్తున్న వారు ఈ అనుధన్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు స్వీకరించబడతాయని జిల్లా సంక్షేమ శాఖాధికారి స్వర్ణలత లెనీన ఒక




ప్రకటన లో తెలియ జేశారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థల ద్వారా వయో వృద్ధుల కొరకు వృద్ధాశ్రమాలు, దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలు, జిల్లా డి అడిక్షన్ సెంటర్ వారు దీన్ దయాల్ రిహబిలిటేషన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఫర్ ఓల్డర్ పర్సన్స్ మరియు డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ వారిగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ కోసం పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు కోరుచున్నాము. అర్హత ఉన్న స్వచ్ఛంద సంస్థలు నవంబర్ 11 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని అట్టి దరఖాస్తులు జిల్లా సంక్షేమ కార్యాలయమునకు అందించిన వెంటనే జిల్లా ఇన్స్పెక్షన్ టీం తనిఖీ చేసి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ప్రపోజల్ డైరెక్టరేట్ వారికి మంజూరు నిమిత్తం పంపబడును. కావున జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు అర్హతను అనుసరించి ఆన్లైన్ ఈ అనుదాన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనీన తెలియచేస్తున్నారు. ఇతర వివరములకు 6301981960, 8331006010 నంబర్లను సంప్రదించగలరు.

## కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణపై పరిశీలన...

*రుద్రంపూర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

ఈ వార్షిక సంవత్సరం కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుటకు నిర్ణయించడమైనది అందులో భాగంగా మంగళవారం న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కాలనీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొరకు ప్లే గ్రౌండ్ ను ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, కార్పొరేట్ అధికారులతో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం మాట్లాడుతూ... కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు ప్లే గ్రౌండ్ లెవలింగ్, కబడ్డీ కోర్ట్స్, స్టేజ్ ప్రిపరేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిఎం ఆధ్వర్యంలో మన కొత్తగూడెం ఏరియా నందు నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ ను వచ్చే నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని అందుకు కావలసిన పనులను ఏమాత్రం నిరక్ష్యమ్లు, జాప్యం లేకుండా ప్రత్యేక చొరవతో, కంపెనీ లెవెల్ లో జరుగుతున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల మన కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే కూల్ ఇండియా లెవెల్ కబడ్డీ నిర్వహణకు అవసరమైన వసతులను (గ్రౌండ్ ప్రిపరేషన్ వర్క్స్), క్రీడలను ఆడుటకు వచ్చిన క్రీడాకారులకు వసతి గృహము, భోజన వసతి మరియు కబడ్డీ కోర్ట్ ప్రిపరేషన్, సాయంత్రం సమయాలలో కూడా నిర్వహించుటకు ఫ్లడ్ లైట్ సదుపాయాము మరియు ఇతర కబడ్డీ నిర్వహణకు కావలసిన పనులను గూర్చి సంబంధిత అధికారులచే గ్రౌండ్ నందు పర్యటించి ఎటువంటి లోటు పాటలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎంతో పాటు ఏజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు డివైపిఎంలు జి హరీష్, సునీల్ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంసీ పాస్నెట్ ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## వాగొడ్డు గుంపుకు సీసీ రోడ్డు మంజూరు చేయాలి...

### సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్.

*ములకలపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త :*

పాత గంగారం వాగు ఒడ్డు గుంపు గ్రామనికి సీసీ రోడ్డు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం మండల పరిధిలోని పాత గంగారం గ్రామంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యల పై సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాత గంగారం వాగుడ్డుగంపు వలస ఆదివాసి గ్రామ ప్రజలకు సీసీ రోడ్డు లేక స్థానిక గిరిజనులు వైద్యం నిమిత్తం ఆస్పత్రికి వెళ్ళాల్సి వస్తే జోలే కట్టుకొని రహదారి వరకు ఎత్తుకు రావాల్సి దుస్థితి దాపురించిందని అన్నారు. సరైన రహదారి లేక వైద్యం అందక గ్రామస్తులు అనేక మంది మరణించారని, వాగు ఒడ్డు గుంపు గ్రామనికి వెంటనే రహదారి కల్పించాలని డిమాండ్ చేశారు. కాలినడకన రహదారి బురద మాయం గా మారి గ్రామస్తులు ఆసుపత్రి, పాఠశాల కు విద్యార్థుల వెళ్ళాల్సిన పరిస్థితి లేదని గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షం వస్తే బయట కాలు పెడితే జారి కింద పడి గ్రామస్తులు ఆసుపత్రుల పాలు అవుతున్నారని తెలిపారు. వలస ఆదివాసీ ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నిమ్మల మధు, వర్షా శ్రీరాములు,వంజం రాజు, పోడియం దినేష్!!,మడకం మహేష్, లక్ష్మణ్,దేవి, పోడియం కిషోర్, రాకేష్, మడివి బండయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయ

*ములకలపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ములకలపల్లి మండల కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే జారే కేకు కత్తిరించి కార్యకర్తలకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, రాజకీయాలలో అనతి కాలంలోనే మంత్రి పొంగులేటి తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అందిస్తున్న సుపరిపాలనలో మంత్రి పొంగులేటి భాగమవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మంత్రి వర్యులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. అనంతరం మండల కేంద్రంలోని






మంగపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరావు, రాష్ట్ర ఓబీసీ వైస్ చైర్మన్ హారిక నాయుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పేటేటి నరసింహరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కరూటూరి కృష్ణ, నాగళ్ళ వెంకటేశ్వరరావు, గాడి తిరుపతిరెడ్డి, శనగపాటి రవి, మంగపతి, నల్లమోతు జగదీష్, ఈర్ల సంజీవ్, మాజీ సర్పంచ్ కారం సుధీర్ కుమార్, పతిలాల్, తమ్మిశెట్టి శ్రీను, పాలకుర్తి రత్న భూషణం, జగదీష్, మడకం శ్రీనివాస్, కొప్పుల రాంబాబు, పాలకుర్తి రవి, సురభి రాజేష్, కోండ్రు అనిల్ కుమార్, వెలకం వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ఎర్రబోయిన నాగేశ్వరరావు 2వ వర్ధంతి

**- నివాళులర్పించిన సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం, మాజీ సర్పంచ్ మాదినేని నారాయణ**



బోనకల్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో హత్య గావించబడిన కామ్రేడ్ ఎర్రబోయిన నాగేశ్వరరావు, రెండవ వర్ధంతి మంగళవారం గోవిందపురం ఎల్ గ్రామంలో పార్టీ కార్యాలయం ఘనంగా నిర్వహించారు. వల్లంకొండ.కొండ సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. పార్టీని ఈ గ్రామంలో వంచాలని దించాలని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టాలని చూసిన గ్రామంలో సిపిఎం పార్టీని ఎదుర్కోవడం ఎవరి తరం కాదని కామ్రేడ్ జొన్నలగడ్డ నాగేశ్వరరావు ఎర్రబోయిన నాగేశ్వరరావు స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తామని వారి ఆశయాలు సాధిస్తామని తెలియజేశారు. సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ, సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రం, పార్టీ మండల కమిటీ సభ్యులు కారంగులు చంద్రయ్య, పసుపులేటి నరేష్ ,జొన్నలగడ్డ సునీత, పార్టీ గ్రామ కార్యదర్శి తమ్మారపు లక్ష్మణరావు, కోట కాటయ్య, నల్లమోతు వాణి, పార్టీ గ్రామ కమిటీ సభ్యులు కళ్యాణపు బుచ్చయ్య, ఏడు నూతల లక్ష్మణరావు, కళ్యాణపు శ్రీనివాసరావు, పొన్నం రాంబాబు, పుచ్చకాయల వలరాజు ఎర్రబోయి నాగేశ్వరావు, కుటుంబ సభ్యులు గ్రామ సిపిఎం పార్టీ సభ్యులు సానుభూతిపరులు ప్రజానాట్యం మండలి కళాకారులు నాగ బ్రహ్మంగారు వల్లం కొండ వెంకటేశ్వర్లు ,కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.




## ముదిగొండ పోలీసుల తక్షణ చర్య

**- 24 గంటల్లో అదృశ్యమైన బాలిక ఆచూకీ**

**- పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**

ముదిగొండ ప్రభాతవార్త, అక్టోబర్ 28:

ఇంటి నుండి అదృశ్యమైన బాలికను కేవలం 24 గంటల్లో క్షేమంగా గుర్తించి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన ముదిగొండ పోలీసులు ప్రజల ప్రశంసలు పొందుతున్నారు.సోమవారం న ముదిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన బాలిక ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో, ఆమె మేనత్త పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.దీనిపై ముదిగొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓ. మురళి వెంటనే స్పందించి, రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు. పోలీసులు పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టగా, సోమవారం రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో కోదాడ బస్టాండ్ వద్ద బాలికను గుర్తించి, ఆమెను పోలీసులు క్షేమంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం బాలికను ఎస్సై హరిత ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు.త్వరిత చర్యతో కేసును చేదించి తమ కుమార్తెను సురక్షి తంగా అందించినందుకు బాలిక తల్లిదండ్రులు ముదిగొండ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ,"పిల్లల కదలికలను తల్లిదండ్రులు బాధ్యతగా గమనించాలని, ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని" సూచించారు.

## నాగులవంచలో పొంగులేటి జన్మదిన వేడుకలు..

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 28:



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపినారు. మహిళలకు మంత్రి జన్మదిన వేడుకలు సందర్భంగా నిరుపేదలకు ఉచితంగా కిరాణా సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, వంకాయలపాటి శ్రీను ,తన్నీరుచిరంజీవి ,అంబటి బాబు , వంకాయలపాటి రాము ,మంద గోవిందు, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్, కాంగ్రెస్ నాయకులు నెల్లూరి రమేష్, మహిళలు హాజరయ్యారు.

## పత్తి కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి..

**- ఏడిఏ ఎస్.విజయ్ చంద్ర..**



బోనకల్, ప్రభాతవార్త :

ప్రస్తుతం సి సి ఐ ద్వారా పత్తి కొనుగోలు జరుగుతున్న విషయం విదితమే. ఈ సందర్భంగా మధిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయ్ చంద్ర మాట్లాడుతూ బోనకల్ మండలం లో సీసీఐ కేంద్రాలను రైతులందరూ కూడా వినియోగించుకోవాలని కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకొని వస్తున్న సమయంలో ఖచ్చితమైన 8 నుండి 12 తేమ శాతం ఉన్నపత్తిని మాత్రమే రైతు సోదరులు సీసీఐ కేంద్రానికి తీసుకొని రాగలరని తెలియజేశారు. అదేవిధంగా ఏ డి ఏ మాట్లాడుతూ ప్రస్తుతం అధిక వర్షాలు కురిసే పరిస్థితులు నెలకొన్నందున రైతు సోదరులందరూ కూడా పత్తిని ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలు పాటించి అధిక మద్దతు ధర పొందాలని రైతు సోదరులకు తెలియజేశారు. కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకొని వస్తున్న రైతు సోదరులు ముందుగానే కపాస్ కిసాన్ యాప్ నందు స్లాట్ బుక్ అనేది కచ్చితంగా చేసుకోవాలని అదేవిధంగా మధిర డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ శాఖ ద్వారా పంట నమోదు చేయబడిన రైతుల వివరాలను గ్రామపంచాయతీ ఆఫీసుల్లో పొందుపరచడం జరిగింది వాటిల్లో ఏమైనా ఫోన్ నెంబర్ తేడాలు రైతులు గమనించిన ఎడల సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ని కలిసి సరి చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.సాయి దీక్షి త్ పాల్గొన్నారు..


## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు..

**- పాల్గొన్న కోపరేటివ్ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి..**

**- రక్తదాన శిబిరానికి విశేష స్పందన**

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 28:

మహా జననేత, రాజీలేని రాజసం, ఖమ్మం జిల్లాకి ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూ తెలంగాణ వ్యాప్తంగా ప్రధానంగా ఖమ్మం జిల్లాలో అభివృద్ధిని కాంక్షి ంచే మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంలో చింతకాని మండల నాయకులు సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలను ప్రధానంగా భూభారతి, ఇందిరమ్మ ఇల్లు లాంటి సంక్షేమ పథకాలను పేదలకు అందే విధంగా చర్యలు తీసుకుంటూ ఇందిరమ్మ రాజ్యం స్థాపన కోసం శ్రమిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి సహకార సంఘం తరఫున మండల కాంగ్రెస్ తరపున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికితన వంతు కృషి చేస్తూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నడని ఆయన కొనియాడారు .అనంతరం రక్తదాన శిబిరం వద్ద మండల నాయకులు మందనపు శ్రీనువాస్, గోగుల శ్రీను,శీలం చైతన్య, కొల్లి ఉపేందర్ ,చల్లా వెంకటేష్,గోగుల వెంకట్,లక్ష్మీ ్మనారాయణ తదితరులు రోగుల సహాయర్థం రక్తదానం చేశారు. జన్మదిన వేడుకలు రక్తదానం కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా పొంగలేటి జన్మదిన వేడుకలు

**- అన్న వితరణతో పాటు రక్తదాన శిబిరం నిర్వహించిన శ్రేణులు**



మధిర అక్టోబర్ 28 ప్రభాతవార్త :

రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మధిరలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. పార్టీ జిల్లా నాయకులు డా. కోట రాంబాబు నేతృత్వంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు శీనన్న అభిమానులు హాజరుకాగా కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రయ లలో అన్నదానం నిర్వహించారు. కెవిఆర్ జనరల్ హాస్పిటల్ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున యువత అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.వి.ఆర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలు ఆకాంక్షి ంచిన విధంగా ప్రజా ప్రభుత్వంలో కీలకమైన రెవెన్యూ గృహ నిర్మాణ శాఖలను నిర్వహిస్తూ ప్రజాసంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ఆశీర్వాదాలతో చిరకాలం సంతోషంగా జీవించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి యన్నం కోటేశ్వరరావు, కటికల సీతారాంరెడ్డి, అమరవాది సత్యనారాయణ రెడ్డి, యర్రగుంట రమేష్, మొగిలి అప్పారావు, కపిలవాయి సత్యనారాయణ రాజు, బండి వెంకటేశ్వర్లు, ఐలూరి జనార్దన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పూర్ణయ్య, సుభాష్, నరసింహారావు, బుర్రా వెంకటనారాయణ, బాధా కృష్ణారెడ్డి, గుండా వీరారెడ్డి, గొడుగు కృష్ణ, నరోత్తమ రెడ్డి, గాలి కృష్ణ, గుండ్ల రత్నబాబు, చిలకా రాజేంద్ర ప్రసాద్, వెంపాటి ప్రభాకర్, షేక్ సలీం, అక్కినపల్లి నాగేశ్వరావు, రాము, సోమ రవికాంత్, తమ్మిశెట్టి బాలకృష్ణ, కాశి కోటేశ్వరరావు, కూరపాటి రమేష్, ఇర్మియా, వెంపాటి రమేష్, దోర్నాల మణిబాబు, తుపాకుల శ్రీనివాసరావు, యర్రం శ్రీనివాసరెడ్డి, జాన్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## మణుగూరు ఏరియాలో ఉచిత ధ్యాన శిక్షణ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ, శ్రీరామచంద్ర మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో మూడు రోజుల పాటు ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ధ్యానం అనేది మనుస్సు ను ప్రశాంతగా ఉంచుతుందన్నారు. ప్రతి వ్యక్తి దిన చర్యలో ధ్యానం బాగం చేసుకోవాలన్నారు. తద్వారా జీవితం సంతోషంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం బి. శ్రీనివాసచారి, క్లబ్ సభ్యులు కవిత, యోగా శిక్షకులు బి. బాలకృష్ణ, శ్రీలక్ష్మి, ధనలోక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**- "తూము చౌదరి" ఆధ్వర్యంలో 9 గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు**

**- గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి కేక్ కటింగ్**

**- మంత్రి పేరిట ఆలయాల్లో ప్రత్యేక పూజాలు...**



విశ్వరూప థియేటర్లో కేక్ కటింగ్



చాతకొండ పంచాయతీలో



పాల్వంచ బైక్ ర్యాలీలో తూము...

**కొత్తగూడెం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

తమ అభిమాన నాయకుడు, రాష్ట్ర మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు ఊరువాడ అంబరానంటిల ఘనంగా జరిగాయి... జననేతకు ప్రజలు జేజే కొట్టారు. మంత్రికి రైట్ హ్యాండ్ గా ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, సీనియర్ నేత తూము చౌదరి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంతో పాటు లక్షి ్మదేవిపల్లి మండలంలో మంత్రి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తమ అభిమాన నేత ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో కుటుంబ సమేతంగా సంతోషంగా ఉండాలంటూ వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు తన సొంత ఖర్చులతో తూము చౌదరి అన్నదాన కార్యక్రమాలు పాలాభిషేకం ఫ్లెక్సీ ఏర్పాటు పండ్లు పంపిణీ కార్యక్రమాలతో తన అభిమానాన్ని చాటుకున్నారు ప్రతి గ్రామంలో మంత్రి జన్మదిన వేడుకలు కోలాహలంగా జరిగాయి.

**- "తూము చౌదరి" ఆధ్వర్యంలో 9 గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు...**



హేమచంద్రాపురంలో...

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మంగళవారం లక్షి ్మదేవిపల్లి మండలంలోని 31 పంచాయతీల్లో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ప్రతి పల్లెల్లో వీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలతో నిండిపోయాయి. ప్రతి గ్రామంలో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆదేశాలతో కేక్ కటింగ్ లు, అన్నదాన కార్యక్రమాలతో ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో లక్షి ్మదేవిపల్లి మండలంలోని లక్షి ్మపురం, ప్రశాంత్ నగర్, చాతకొండ, హేమచంద్రాపురం, సీతారాంపురం, వేపలగడ్డ, పంచాయతీల్లో స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిదంగా పాల్వంచ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, అంతడుపులకృష్ణ, అప్సర్ ఖాన్, బలరాం నాయక్, సూరిబాబు, మాజీ సర్పంచులు బండ వెంకటేశ్వర్లు, సేవ, లాలు, తాటి పద్మ, భూక్య పద్మ, బాదావత్ అనూష, పూణెం సంధ్య, చింత సుజాత, గాంధీ, భరత్, నందు, బోయిన్పల్లి రాము, ఉబ్బని రాజు, కొంపల్లి వీరయ్య, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



3 ఇంక్లైన్ లో..



వేపలగడ్డ అన్నదాన కార్యక్రమంలో..

# ప్రతి విద్యార్థికి చదువుతోనే భవిష్యత్తు అనే సందేశం చేరేలా చేయాలి..

**- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**




జిల్లాలో జూనియర్ కళాశాలల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై, కళాశాలల్లో చేరికలు, ఉత్తీర్ణత శాతం, అవసరమైన మోలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రిన్సిపాల్లు మరియు ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షి ంచగా, తరగతి గదులు, లీకేజీ నివారణ, విద్యుతీకరణ, త్రాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు వంటి మోలిక సదుపాయాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ పనులను పర్యవేక్షి ంచాలన్నారు. విద్యుతీకరణ పనులు అన్ని డిజిటల్ తరగతుల నిర్వహణకు అనుగుణంగా చేయాలని సూచించారు. కళాశాలల్లో అడ్మిషన్లు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా అశ్వారావుపేట, చర్ల, పినపాక, దుమ్ముగూడెం కళాశాలల్లో చేరికలు తగ్గడానికి గల కారణాలను ప్రిన్సిపాల్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల నాణ్యత, ఉచిత విద్యా వాతావరణం గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, ఈ విషయాన్ని గ్రామస్థాయిలో విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలియజేసే బాధ్యత అందరి మీద ఉందన్నారు. మహిళా సమాఖ్య సభ్యులు, సీసీ కోఆర్డినేటర్లు, ఏటీఎంలు, మహిళా సంఘాల సభ్యులు ద్వారా"చదువుతోనే భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుంది" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థికి చేరేలా చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కళాశాలల ప్రిన్సిపాల్లు విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు, పరీక్షా ఫలితాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్లు కళాశాలలకు బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని సూచించగా, కలెక్టర్ బస్సు సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ఆధారంగా కళాశాలలకు ర్యాంకులు ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రిన్సిపాల్ తమ కళాశాలను అన్ని విభాగాల్లో అభివృద్ధి దిశగా నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలోని ప్రతి కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పరిశీలించి, తక్కువ ఫలితాలు నమోదైన కళాశాలల కారణాలను విశ్లేషించారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అన్ని జూనియర్ కళాశాలలో 15 రోజుల్లోగా యూడీసీ పోర్టల్, ఎఫ్.ఆర్.ఎస్. రిజిస్ట్రేషన్ ప్రక్రియలను పూర్తి చేయాలని, విద్యార్థుల ఆధార్ సవరణలు, నవీకరణల కోసం కళాశాలలో ఆధార్ క్యాంపులు నిర్వహించాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ లు, ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఏడాది నుంచి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం

**- పోటీ పరీక్షల కోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు**

**- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్**

**- ప్రభుత్వ విద్యాసంస్థలన్నిటిపైన సోలార్ రూఫ్ టాప్**

**- విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి**

**మధిర అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి సారించారని వారి అంచనాలకు అనుగుణంగా ఆర్థిక శాఖలో ప్రణాళికలు చేసుకుని ముందుకు పోతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన మధిర క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉన్నత స్థాయి అధికార బృందం అంతా క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్ష నిర్వహించడం అభినందనీయమని డిప్యూటీ సీఎం అన్నారు. దేశానికి ఆదర్శంగా రాష్ట్ర విద్యా వ్యవస్థలో గేమ్ చేంజర్ గా నిలిచే



యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించబోతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంత యువత పోటీ పరీక్షల కోసం పట్టణాలకు వెళ్లి కోచింగులు తీసుకునే అవసరం లేకుండా నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికోసం పోటీ పరీక్షలకు కావలసిన పూర్తి మెటీరియల్ తో పాటు డిజిటల్ లైబ్రరీ ఈ నాలెడ్జ్ సెంటర్లలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్లైన్ లో కోచింగ్ ఇప్పించేందుకు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఇవి ప్రారంభించేందుకు ఇప్పటికే అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారని తెలిపారు. యువతకు ఉపాధి కల్పన ప్రభుత్వ ప్రధాన ధ్యేయంగా సాంకేతిక విద్యను ఆధునికరిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో పాలిటెక్నిక్ కళాశాలలకు అవసరమైన అన్ని వసతులు కల్పించి ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్ గ్రేట్ చేస్తున్నట్టు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ప్రతి మండలంలో మూడు ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి అక్కడ అన్ని రకాల సౌకర్యాలు దశలవారీగా ఏర్పాటు చేయాలని నిర్ణయించి ముందుకుపోతున్నట్టు తెలిపారు. ప్రతి 10 గ్రామాలకు ఒక పాఠశాలను ఎంపిక చేస్తున్నామని వివరించారు. ఈ పాఠశాలల్లో తరగతి గదులు, మోలిక వసతులు, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కొరత లేకుండా దశలవారీగా పాఠశాలలను అప్ గ్రేట్ చేస్తామని వివరించారు. ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా విద్యాశాఖ పై దృష్టి సారించి టాప్ ప్రయారిటీ కింద కావలసిన నిధులు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం అన్నారు. ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం సిఎస్ఆర్ నిధుల ద్వారా స్థానికంగా అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలన్నిటిపైన సోలార్ పవర్ ఉత్పత్తి కోసం సోలార్ రూఫ్ టాప్ లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారానా, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నికోలస్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ఆదిత్య భాస్కర్, ఈ డబ్ల్యూ ఎస్ ఐడి ఎండి గణపతి రెడ్డి, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.




# డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు నవంబర్ 27 వరకు పొడిగింపు

## ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్

**ఖమ్మం వైద్య విభాగం,అక్టోబర్28(ప్రభాత వార్త)**

డిప్లొమా కోర్సులకు దరఖాస్తు గడువు నవంబర్ 27 వరకు పొడిగించడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నందు డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నిషియన్, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ 2 సంవత్సరాల వ్యవధి గల కోర్సులలో 30 చొప్పున సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అర్హులైన విద్యార్థులలో మొదటి ప్రాధాన్యత బైపిసి విద్యార్థులకు ఉంటుందని, తర్వాత ఎంపిసి, ఇతర విద్యార్థులకు తదుపరి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. అభ్యర్థులు ముందుగా హెచ్టిటిపిఎస్ :// టి ఎస్ పి ఎం బి .తెలంగాణ.గవర్నమెంట్.ఇన్/ నందు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారం ప్రింట్ తీసుకొని అవసరమైన ధృవపత్రాలతో కలిపి నవంబర్ 27 సాయంత్రం ఐదు గంటల లోపు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలని, మరిన్ని వివరాల కోసం హెచ్టీటీపీఎస్://జీఎంసీ.ఖమ్మం లో వైబ్ సైట్ పరిశీలించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పంజాల ఐలయ్య కు సాహితీ సేవ రత్న పురస్కారం

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త:**



ఖమ్మం కు చెందిన కవి రచయితపంజాల ఐలయ్య కు సాహితీ సేవ రత్న చిక్క రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారాన్ని అందజేశారు. మంగళవారం హైదరాబాద్ త్యాగరాజ గానసభలో అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఆ సంస్థ అధ్యక్షులు రవికుమార్ , విశిష్ట అతిథి బింగి నరేందర్ గౌడ్ దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు.

# జర్మనీలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాలకై అక్టోబర్ 30న ఎన్రోల్మెంట్ డ్రైవ్

**జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్**

**ఖమ్మం టేకులపల్లి ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ లోని**

**మోడల్ కెరీర్ సెంటర్ లో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహణ**

**ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఎన్రోల్మెంట్ డ్రైవ్‌కు**

**నేరుగా సర్టిఫికెట్ లతో హాజరు కావాలి**

**ఖమ్మం, అక్టోబర్ 28, ప్రభాత వార్త :**

జర్మనీ దేశంలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాల కోసం ఎలక్ట్రీషియన్ ట్రేడ్ లో ఐటిఐ పూర్తి చేసి, రెండు సంవత్సరాల అనుభవం ఉన్న 19 నుండి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈనెల 30న ఉదయం 10.00 గంటలకు ఖమ్మం టేకులపల్లి ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ లోని మోడల్ కెరీర్ సెంటర్ లో టామ్ కామ్ ఆధ్వర్యంలో నిర్వహించు ఎన్రోల్మెంట్ డ్రైవ్ కు తమ సర్టిఫికెట్లతో హాజరు కావాలని జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు వేతనం 2 లక్షల 60 వేల నుంచి 2 లక్షల 70 వేల రూపాయల వరకు అందుతుందని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ కు హాజరు కావాలని జిల్లా ఉపాధికల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డ్రైనేజ్ పనులు వేగవంతం చేయాలి : మేయర్ పునుకొల్లు నీరజ

## ప్రజల ఇబ్బందులు తగ్గించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 28:**



ఖమ్మం నగరాభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్య అంశాలపై మంగళవారం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ముఖ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. మేయర్ ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో ఇంజనీరింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నగరంలోని 25వ, 26వ, 37వ డివిజన్లలో జరుగుతున్న డ్రైనేజ్ పనులు, కల్వర్ట్ నిర్మాణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు వంటి అంశాలపై మేయర్ విపులంగా చర్చించారు.మేయర్ నీరజ మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంచడం మున్సిపల్ యంత్రాంగం యొక్క మొదటి కర్తవ్యం. ప్రజలు అసౌకర్యం లేకుండా ప్రతి పని వేగంగా పూర్తయ్యేలా చూడాలి. ప్రస్తుతం జరుగుతున్న డ్రైనేజ్ పనుల్లో ఎక్కడా నిరక్ష ్యల్లి చోటు చేసుకోరాదు అని అధికారులు ఆదేశించారు.క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పెద్ద డ్రైనేజ్ కల్వర్ట్ పనులు, రిక్కా బజార్ ప్రాంతంలో కొత్త కల్వర్ట్ నిర్మాణం కారణంగా అక్కడి ప్రజలు తాత్కాలికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన మేయర్ ప్రజల సహనానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ పనులు ఆలస్యం అయితే ఆ సహనం తగ్గిపోతుంది. అందువల్ల రేపటిలోగా పనులను పూర్తి చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలి అని గట్టి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి డివిజన్‌లో ఉన్న డ్రైనేజ్ లైన్లు, కల్వర్టులు, మాన్హోల్స్ పరిశీలించి దెబ్బతిన్నవాటిని వెంటనే మరమ్మత్తు చేయాలి. వర్షాకాలంలో మళ్లీ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. ఇంజనీరింగ్ అధికారులు రోజువారీ ప్రగతి నివేదిక సమర్పించాలి” అని సూచించారు.నగర పారిశుద్ధంపై కూడా మేయర్ దృష్టి సారించారు. కాలనీలలో చెత్త సేకరణ, గాలీ పద్ధతుల్లో లిఫ్టింగ్, చెత్త వాహనాల రూట్ ప్లాన్ తదితర అ ం శ ా ల న ్ ు సమీక్షి ంచారు. పౌరులు పరిశుభ్రతలో భాగస్వాములుగా మారితేనే నగరం అందంగా మారుతుంది. అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలి, కార్మికులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలి అని మేయర్ సూచించారు.ఈ సందర్భంగా మేయర్ నీరజ నగరంలోని ప్రధాన సర్కిళ్లు, రోడ్ జంక్షన్ల వద్ద రోడ్ల పగుళ్లు, మురుగు నీటి నిల్వ సమస్యలపై కూడా ఆరా తీశారు. ఇంజనీరింగ్ అధికారులు వీటిపై ఇప్పటికే చర్యలు ప్రారంభించామని, రేపటిలోగా కీలక పనులను పూర్తి చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజలకు సౌకర్యం కల్పించనున్నామని తెలిపారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రతి అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాలి. ఖమ్మం ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి. అభివృద్ధి పనులు సమయపాలనతో, నాణ్యతతో పూర్తయ్యేలా చూడాలిఅని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఈఈ కృష్ణా లాల్, డీఈ శ్రీనివాసులు, ఏఈలు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ100 సంవత్సరాలు నేటితరాలకు స్ఫూర్తి దొండపాటి

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 28(ప్రభాత వార్త)**



కార్మిక కర్షక నిరుపేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు సిపిఐ 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాలు స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శంగా నిలస్తాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్ సిపిఐ జిల్లా నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు మంగళవారం చిన్న గోపతి గ్రామంలో సిపిఐ వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని ఇంటింటా సిపిఐ ప్రచార కార్యక్రమాల్లో వారు పాల్గొని ప్రసంగించారు భూమికోసం భుక్తి కోసం సమా సమాజ స్థాపనం కోసం సాగిన పోరాటాల ఫలితంగా లక్షలాది ఎకరాల భూమి నిరుపేద ప్రజలకు అందించిన ఘనత సిపిఐదని వారు పేర్కొన్నారు వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం సవితి తల్లి ప్రేమను వలబోస్తున్నారని వారు ఆరోపించారు నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే సిపిఐ 100 సంవత్సరాల వసంతాల బహిరంగ సభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని వారు గెలుపునిచ్చారు. సిపిఐ మండల నాయకులు గొడ్డుగర్ల శ్రీనివాసరావు డేరంగుల లక్ష్మయ్య పంది నాగేశ్వరరావు ఆలూరి భద్రయ్య పగడాల నరసింహ తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

**జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ ముజాహిద్**

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 28, ప్రభాత వార్త :**

202526 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు డిసెంబర్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ ముజాహిద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో డిసెంబర్ 31 లోపు దరఖాస్తులు ఆన్లైన్ చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# యస్.బి.ఐ.టి. అధ్యాపకురాలు యోజన కు డాక్టరేట్

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 28, ప్రభాత వార్త:**



యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల ఈ.సి.ఈ. విభాగపు అధ్యాపకురాలు కె. యోజన తమిళనాడు అన్నామలై విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. “డీప్ లెర్నింగ్ బేస్డ్ అప్రోచ్ ఫర్ క్లాసిఫికేషన్ అండ్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ అప్తల్ మిక్ ఇమేజస్“ అనే అంశం పై డాక్టర్ ఎల్. ధిలైరాని పర్యావేక్షణలో తను చేసిన పరిశోధనకు గాను ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ విభాగం నుండి పట్టాను పొందినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు.అధ్యాపకులు నిరంతర విద్యార్థులని, అత్యంత అనుభవం కలిగిన కె. యోజన డాక్టరేట్ పట్టా తమ కళాశాలకు, ఎలక్ట్రానిక్స్ విభాగానికి, విద్యార్థులకు దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు యోజనాను అభినందించారు.

# మంత్రి పుట్టినరోజు ప్రత్యేక పూజలు

## పాల్వంచలో ఘనంగా మంత్రి పుట్టినరోజు వేడుకలు

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాల్వంచ ఇందిరానగర్ కాలనీలో స్థానిక నాయకులు అయితా గంగాధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ, కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్న తూము చౌదరి స్వయంగా బుల్లెట్ నడిపారు. అనంతరం పెద్దమ్మతల్లి గుడిలో ప్రత్యేక పూజలు చేసి శ్రీనన్న ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బోడ భరత్, బోడ సాయి, మూడు మోనిక, అనిత, వినయ్, జై సాయి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**-మణుగూరులో ఎమ్మెల్యే పాయం భారీ బైక్ ర్యాలీ**

**-ప్రభుత్వ అస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ**


**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి బర్త్‌డే కేక్ కట్‌చేసి కార్యకర్తలకు, నాయకులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మణుగూరు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రభుత్వం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే మహానాయుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని, వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, కాటిబోయిన నాగేశ్వరరావు, శివసైదులు, సౌజన్య, తరుణ్‌రెడ్డి, సతీష్, తాళ్లూరి చక్రవర్తి, రమేష్, రామిరెడ్డి, కూచిపూడి బాబు, సుబ్బారెడ్డి, బల్లెం సురేష్, రహీంపాషా, గాండ్ల సురేష్, నాగేశ్వరరావు, కుర్రం రవి, తదితరులు పాల్గొన్నారు.



# బీటీపీఎస్ సీఎస్ఆర్ నిధులు నిర్వాసిత గ్రామల అభివృద్ధికి ఉపయోగించాలి

**- సీఈ బిచ్చన్నకు సీపిఐ (ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపందా) నాయకుల వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :**

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నిధులను నిర్వాసిత గ్రామల అభివృద్ధి కోసం ఉపయోగించాలని కోరుతూ సీపిఐ (ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపందా) ఆధ్వర్యంలో మంగళవారం బీటీపీఎస్ గెట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సీఈ బిచ్చన్నకు పలు డిమాండ్లతో



కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిజన్ కార్యదర్శి ఆర్. మధుసుదన్‌రెడ్డి, కురసం రామకృష్ణ, వెంకటనర్సయ్య, సమన్న, లక్ష్మణ్, ప్రభాకర్, సంజీవరెడ్డి, రాజేందర్, లక్ష్మయ్య, రామచంద్రు, లోకేశ్మ, సరోజ, భవానీ, వెంకటమ్మ, ప్రసాద్, సురేష్, శివ, మైబురెడ్డి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాదాసు అఖిల్**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :** ఈ నెల 30న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాదాసు అఖిల్ కోరారు. ఆయన మంగళవారం మణుగూరులో ఎస్ఎఫ్ఐ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్ షిప్స్ వెంటనే




విడుదల చేయాలన్నారు. ఫీజు బకాయిలకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలన్నారు. ఈ నెల 30న జరగబోయే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో మనోజ్, సాయితేజ, శివ, సిద్ధార్థ, యోగేష్ పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధిపై దృష్టిపెట్టాలి

**-మణుగూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :**

పినపాక నియోజకవర్గం అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దృష్టి పెట్టాలని. బర్త్‌డేలపై మీద పెట్టిన ఇంట్రెస్ట్ రహదారులు బాగు చేయడం పట్ల పెట్టాలని మణుగూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటికైన ప్రజలు గమనించి



అభివృద్ధిని కోరుకునే పార్టీ, నాయకుడి వెంటా ప్రజలు ఉండాలన్నారు. ఇటీవల పగిడేరులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన రెండు కుటుంబాలవారు కాంగ్రెస్ పార్టీలో చేరితే 50 కుటుంబాలు చేరినట్లు తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని దీనిని బీఆర్ఎస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ రంగ సంస్థ చేతుల్లోనే బొగ్గు పరిశ్రమ ఉండాలి

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :**

ప్రభుత్వ రంగ సంస్థ చేతుల్లోనే బొగ్గు పరిశ్రమ ఉండాలి ఏరియా ఐఏటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ కోరారు. ఆయన మంగళవారం మణుగూరు ఓసీలో జరిగిన ఏఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ఏఐటీయూసీ కట్టుబడి ఉందన్నారు. మణుగూరు ఏరియాలో పీకే ఓసీ-2 డిప్‌సైట్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలని, తద్వారా మణుగూరు ఏరియా భవిష్యత్‌కు మరో 20




సంవత్సరాలు ఢోకా ఉండదన్నారు. సింగరేణి సంస్థ రక్షణ, కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేలక ఈశ్వర్‌రావు, ఆవుల నాగరాజు, ఆదర్శ సురేందర్, సందీప్ కుమార్, సుధాకర్, రవి, కోటేశ్వరరావు, సాయి ప్రకాశ్ చారి, అభిలాష్, ప్రసాద్, సలీం, శంకర్, రంజాన్, సాంభశివరావు, వీఎంఆర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు


**- శివాలయంలో ప్రత్యేక పూజలు**

**- 60 కేజీల భారీ కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

**పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 28:**




తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు. ఇ బయ్యారం క్రాస్ రోడ్డు నుంచి సీతంపేట వరకు భారీ బైక్ ర్యాలీగా వెళ్లి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 60 కేజీల భారీ కేక్ ను కార్యకర్తలతో కలిసి పంచారు. అనంతరం ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో భాగంగా పొంగులేటి శ్రీనన్న నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఉంటుందని ఆయన అడుగుజాడల్లో నడుస్తామ్మన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల రవీందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ పోలిశెట్టి హరీష్, మాజీ సర్పంచులు తోలెం కళ్యాణి, కొర్సా కృష్ణంరాజు, వాగబోయిన చందర్ రావు, వంకా నర్సింహారావు, నాయకులు రాములు, సుంకర వెంకటరమణ, కస్తూరి లింగయ్య, మద్దెల సమ్మయ్య, బోడ రమేష్, సాగర్, మధు, మల్లయ్య, పొనుగోటి చంద్రరావు, గుట్టయ్య, ఆళ్ల చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పంట కోత ప్రయోగాల కోసం క్షేత్రాల పరిశీలన

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :**

మణుగూరు మడలంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్‌రావు మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండలంలోని గుట్ట మల్లారం గ్రామంలో రైతులతో కలిసి వరి, పత్తి పంట కోత ప్రయోగాల కోసం క్షేత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్, విజయలక్ష్మీ పండిట్, ఏఎస్‌వో రాజేష్, రైతులు కొమరం మధు, కారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గోవిజ్ఞాన్ రాష్ట్రస్థాయిలో పరీక్షల్లో రాష్ట్రంలో 3వ బహుమతి గెలుచుకున్న ఇల్లందు విద్యార్థిని

**టేకులపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

గోవిజ్ఞాన్ రాష్ట్రస్థాయిలో జరిగిన పరీక్షల్లో, రాష్ట్రంలో 3వ బహుమతి గెలుచుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు నియోజకవర్గం ప్రాంతవాసి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ బాలికల కళాశాల ఇల్లందులో ఇంటర్ రెండవ సంవత్సరము చదువు చున్న కుమారి తంగురి వెన్నెల కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గోవిజ్ఞాన పరీక్షల సహాయ కోఆర్డినేటర్ గాయత్రి పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్, ఏకల్ అభియాన్ ఉత్తర తెలంగాణ సంభాగ్ సమితి వైస్ ప్రెసిడెంట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ ఛైర్మన్ బోడ పునియా నాయక్. ఈ సందర్భంగా పూనియా నాయక్ మాట్లాడుతూ మన ప్రాంత వాసి కుమారి వెన్నెల రాష్ట్ర వేదిక మీద కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ గో సేవ విభాగ నాయకుల నుండి బహుమతి అందుకోవటం చాలా సంతోషించ దగ్గ విషయం అని, తనకు అపారమైన మేధో శక్తి ఉందని, గోవిజ్ఞానం పట్ల తనకున్న విజ్ఞానాన్ని అందరికి పంచుతూనే, తను కోరుకునే రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ సేవ చేయాలని



ఆకాంక్షి ంచారు. దైనందిన జీవితంలో గోవుల ప్రాముఖ్యత ఎంతో ఉందని, గో రక్షణ ఏ కులానికో లేక మతానికో సంబంధించింది కాదని, అది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సనాతన ధర్మంలో జన్మనిచ్చిన మాత, భూమాత, గోమాత ఈ ముగ్గురికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, గో పాలు, పెరుగు, నెయ్యి లతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు.

# తడిసిన ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**- పత్తి, మెక్కజోన్న, వరికి మద్దతు ధరను ప్రకటించాలి**

**- అఖిల భారత రైతు కూలీ సంఘం**

**టేకులపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, తడిసిన ధాన్యం ను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు టేకులపల్లి మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి , సీనియర్ అసిస్టెంట్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు గుగుతోతు. రాంచందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్, న్యూడేమెక్రసి టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ. వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భూక్య హర్జ్య మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటను తక్కువ ధరలకే కోనుగోలు చేసి నిలువ దోపిడీ కి పాల్పడుతున్నారని. మార్కెటు సంక్షోభాలను సృష్టిస్తున్నారు. వ్యవసాయ పెట్టుబడిని, రైతుల రెక్కల కష్టాన్ని లెక్క కట్టి మెక్కజోన్న లకు రూ. 2928 పత్తి కి రూ. 10075 , వరి కి 2389 లు మద్దతు ధర ను ప్రభుత్వం నిర్ణయించాలి. కాని మన పాలకులు కార్పొరేట్ కంపెనీల



షరతులకు లోబడి తక్కువ మద్దతు ధర నిర్ణయించడం ద్వారా పేద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు అన్నారు. మండలంలో ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ కు సంబంధం లేకుండా ఏర్పాటు చేస్తున్నా పత్తి చిల్లర కౌంటర్లను వెంటనే ఎత్తివేయాలని , అనుమతి లేకుండా చిల్లర కౌంటర్లు ఏర్పాటు చేసిన వారి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ వ్యాపారుల దోపిడీ ని అరికట్టాలని. వీరి నుండి రైతులకు జరుగుతున్న నష్టాన్ని లెక్క కట్టి ప్రభుత్వమే చెల్లించాలని. అదే విధం అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని . తడిసిన ధాన్యం ను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, అఖిల భారత రైతు కూలీ సంఘం మండల నాయకులు భూక్య. నర్సింగ్, వెంకట్రాం, రాంచందర్, రాం కొట్టి, కిర్య, మంగీలాల్, భీక్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగవిరమణ పొందుతున్న జిఎం(హెచ్ఆర్డి)కి సన్మానం

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో జి.యం (హెచ్.ఆర్.డి) గా పనిచేస్తూ ఈ నెలలో పదవి విరమణ చేయనున్న టి.వెంకట రామి రెడ్డి మంగళవారం ఇల్లందు ఏరియా లోని జియం కార్యాలయం నందు జి.యం. వి.కృష్ణయ్య, ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఏరియా జి.యం. మాట్లాడుతూ, సింగరేణి సంస్థ లో వివిధ హోదాలలో పనిచేశారని, చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరిమన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, ఏజీఎం ఐఈడీ గిరిధర్ రావు, ఏరియా ఇంజినీరు ఆర్వీ



నరసింహరాజు, ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్, డిజిఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజియం (సివిల్) రవికుమార్, డీజియం (ఫైనాన్సు) మధుబాబు, డీజియం (వర్క షాప్) నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ.ఎస్.ఐ వైద్య సేవలకై సింగరేణి కాంట్రాక్టర్ల కాంట్రాక్ట్ సమావేశం

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

ఇల్లందు ఏరియా వై.సి.ఓ.ఏ క్లబ్ లో కాంట్రాక్టర్ల, కాంట్రాక్ట్ కార్మికుల ఈఎస్ఐఐ వైద్య సేవల అందించే విషయమై రిజిస్ట్రేషన్ ప్రక్రియ కార్యక్రమన్నీ మంగళవారం ఇల్లందు ఏరియా జి.యం వి.కృష్ణయ్య లాంచనంగా ప్రారంభించినారు. ఈ సందర్భాగా జి.యం మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పాలిట ఈఎస్ఐఐ (ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్) వైద్య సేవలు ఒక వరం లాంటిదని, బహుళ ప్రయోజనకర పదకం అని, కాంట్రాక్ట్ కార్మికులకు ఎంతగానో లబ్ది చేకూర్చుతుందని చెప్పారు. ఈ పధకం అమలుకు కృషిచేసిన సింగరేణి సి ఎం డి ఎస్. బలరాం నాయక్ (ఐఆర్ఎస్) కృషి ప్రశంసనీయమని ఇల్లందు ఏరియా జి.యం వి.కృష్ణయ్య పేర్కొన్నారు. వైద్యం ఈనాడు ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, ఇలాంటి సమయంలో కాంట్రాక్ట్ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు వర్తించే విదంగా మెరుగైన వైద్య సదుపాయాలు అనేక సంక్షేమ పధకాలు ఈఎస్ఐఐలో ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకు మెడికల్ కాలేజీల్లో సీట్ల ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో మంచి అంశమని అన్నాడు. కాంట్రాక్ట్ కార్మికులకు ఇది బహుళ ప్రయోజనకర పదకం కావున ప్రతి కాంట్రాక్టర్ తమ కార్మికులను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ ఎస్ ఐ ఐ ఖమ్మం బ్రాంచ్ మెనేజర్ సాయి కుమార్ మాట్లాడుతూ, ఈఎస్ఐఐ వైద్య సేవల ప్రయోజనాలను వివరించారు. బీమా చేయబడిన కార్మికులు వారి కుటుంబాలకు వివిధ రకాల వైద్య సేవలను అందిస్తుందని తెలిపారు. అవుట్ పేషంట్ చికిత్సలో సాధారణ వైద్య సంప్రదింపులు, చికిత్స, మందులు, నిపుణుల సంప్రదింపులు, ఆసుపత్రి చేరిక సేవలు ఉంటాయని చెప్పారు. ఇన్ పేషంట్ సేవలు, నిపుణుల సేవలు, మందులు ఇంజెక్షన్లు ఉచితంగా లభిస్తాయని, ఆయుష్ వైద్య పద్ధతులు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఇతర ప్రయోజనాలలో ఉద్యోగం కోల్పోయిన వారికి నగదు భృతి, మరణించినవారి ఆధారపడిన వారికి భృతి, 21,000 రూపాయలలోపు నెలవారీ జీతం పొంది కార్మికులకు ఈ సేవలు వర్తిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డీజియం (పర్సనల్) యై.వి. ఏ వరప్రసాద్ కార్పొరేట్, డీజియం పర్సనల్ అజీర తుకారాం, డీజియం (సివిల్) రవికుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, డి.యై (పి.యం) శ్యాం ప్రసాద్, సంశేమ అధికారి ఇక్బాల్ షరీఫ్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రతినిధ్య సంఘం ఉపా అధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, క్లార్క్స మరియు కాంట్రాక్టర్ల, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# చిల్లర కౌంటర్లను అరికట్టాలి

**- సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు**

**నాయిని రాజు**

**ఇల్లందు రూరల్, అక్టోబర్, 28 ప్రభాతవార్త :**



ప్రవేట్ వ్యాపారుల చిల్లర కౌంటర్లను అరికట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొమారారం గ్రామపంచాయతీలోని రైతు వేదిక వద్ద రైతులతో కలసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటలు చేతికి వచ్చిన దశలో విస్తృతంగా కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. రైతుల పంటలను ప్రభుత్వం మద్దతు ధర రూ.2400 లకు కొనుగోలు చేయాలన్నారు. కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిరక్ష ్యం వహిస్తే ప్రైవేట్ వ్యాపారులు, దళారులు ఇదే సమయాన్ని అదునుగా తీసుకొని రైతులను మోసం చేస్తున్నారన్నారు. వర్షం కారణంగా తడిసిన మొలకెత్తిన, రంగు మారిన మొక్కజొన్న పంటలకు అనేక వంకలు పెట్టి రైతుల వద్ద నుండి వ్యాపారులు తక్కువ ధర చెల్లించి తీసుకు పోవడంతో పంటలకు పెట్టిన పెట్టుబడి కూడా వెళ్లడం లేదన్నారు. ప్రభుత్వం ఇల్లందు మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పంటలను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి ప్రైవేట్ వ్యాపారుల మోసాలను అరికట్టాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సావిత్రి, బిచ్చ, బద్రు, ఈరన్న, లక్ష్మణ్, అశోక్, బాలాజీ ,పాపన్న ,సీతారాం ,రాములు, సత్యం, సమ్మన్న, కోటేష్, పాషా, మహేష్, బాలకృష్ణ ,హుస్సేన్, హజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**ఇల్లందు, అక్టోబర్, 28 ప్రభాతవార్త :**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జేకే కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తూ పరిపాలన కొనసాగిస్తుందన్నారు. విపక్షాలు ప్రభుత్వంపై ఎన్ని విమర్శలు చేసిన ప్రజలు మాత్రం కాంగ్రెస్ వైపే ఉన్నారన్నారు. మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాకే తలమానికంగా తయారయ్యారన్నారు. మృదుస్వభావి, స్నేహశీలి, సహాయం చేసే గుణం, స్పందించే రాజసం లాంటి గుణాలు ఒక పొంగిలేటికే చెల్లిందన్నారు. ప్రజలకు మరింత సేవ చేసేందుకు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుగు సాంబమూర్తి, దొడ్డ డానియల్, దమ్మలపాటి వెంకటేశ్వర్లు, ఎస్ డి జానీ, నాగిరెడ్డి, రమేష్ గౌడ్, పూనెం సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



## క్యాంప్ కార్యాలయంలో పొంగులేటి జన్మదిన వేడుకలు

దమ్మపేట, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



జన్మదిన వేడుకలను మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేసి పొంగులేటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో అనధికార పోస్టర్‌లు, ఫ్లెక్సీలు నిషేదం

### మున్సిపల్ కమీషనర్ నాగరాజు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట పట్టణంలోని ఫ్లెక్సీలు, పోస్టర్‌లకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అనధికార పరిధిలోని మున్సిపల్ కమీషనర్ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పార్టీ, కుల



సంఘాల కు చెందిన కార్యకలాపాల నిమిత్తం పురపాలక సంఘం అశ్వారావుపేట పరిధిలో ఎటువంటి అనుమతి లేకుండా పార్టీ/కుల పోస్టర్లు అంటించడం గాని పార్టీ/కుల జెండాలు కట్టడం గాని పార్టీ/కులాల కి చెందిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం గాని పురపాలక సంఘం అశ్వారావుపేట కమిషనర్ అనుమతి లేకుండా పైన ఉదాహ రించిన వాటిని అంటిచడం గాని పెట్టడం గాని ఏర్పాటు వేయటం గాని చేయరాదని హెచ్చరించారు. అనుమతి లేకుండా పార్టీ కార్యకలాపాలకు చెందిన పోస్టర్స్ అంటించడం గాని ఉంచడం గాని,కట్టడం గాని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం గాని చేసి నిబంధనలు అతిక్రమించిన వారి పై మున్సిపల్ యాక్ట్ 2019 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

### రోగులకు పాలు, పండ్లు పంపిణీ

అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):
మండల కేంద్రం అశ్వారావుపేట క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేసి పొంగులేటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, రాంబాబు, వైద్యాధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## చిన్నారులకు సైకిల్ సెల్ ఎనీమియా పరీక్షలు

అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):
మండలంలోని గుమ్మడవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని



బచ్చువారిగూడెంలో చిన్నారులకు మంగళవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలోని అంగన్‌వాడీ పిల్లలు ఐదేళ్ళ లోపు చిన్నారులు 75 మందికి వైద్య బృందం సైకిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సౌజన్య, ఎఎన్ఎం స్వరూప, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షునిగా కడియాల సత్యనారాయ..

### రెండోసారి ఏగ్రీవంగా ఎన్నిక

జూలూరుపాడు, (ప్రభాతవార్త, అక్టోబర్ 28:
మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సీనియర్ నాయకుడు కడియాల సత్యనారాయణ వరుసగా రెండోసారి సేవా సంఘం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సుజాతనగర్ మండల కేంద్రంలో జరిగిన ప్రత్యేక అధ్యక్ష ఎన్నిక సమావేశంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో ఎన్నిక మంగళవారం జరిగింది. జిల్లాలోని 21 మండలాలకు చెందిన సేవా సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సంపూర్ణ మద్దతు తెలపడంతో జిల్లా అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవం జరిగినట్లు ప్రకటించారు. ఈ సంద



ర్భంగా జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ మాట్లాడుతూ గత 15 ఏళ్ల కాలానికి పైగా సంఘం అభివృద్ధి కోసం తన వంతు బాధ్యతగా పనిచేస్తున్నానని అన్నారు. సంఘ సభ్యులను ఐక్యంగా ఉంచడంతోపాటు, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా కూడా బాధ్యతగా పనిచేశానని అన్నారు. తనపై నమ్మకంతో రెండోసారి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించారని, సభ్యులందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర నాయకులు మంతెన రాఘవులు, గుడివాడ నాగేశ్వరావు, శ్రీనివాసరావు, దడిగల మల్లేష్, తోటపల్లి మాధవరావు, ఉబ్బనపల్లి కాశయ్య, జిల్లా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి కుదురుపాక నిర్మల, జిల్లా, మండల నాయకులు, సభ్యులు,మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గర్భిణీ స్త్రీల సౌకర్యార్థం కుర్చీలు వితరణ

ములకలపల్లి, అక్టోబర్ 28 (ప్రభాతవార్త :
ములకలపల్లి మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామపంచాయతీలో గల అంగన్వాడీ కేంద్రానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు మడకం శ్రీనివాస్,మడకం రవి లు తమవంతు సహాయంగా నాలుగు కుర్చీలను అందించారు.అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు కూర్చోవడానికి సరైన కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మడకం శ్రీనివాస్ ఐటీవల గమనించారు. ఆ సమయంలో అంగన్వాడీ టీచర్ దాతలను కోరడంతో, మడకం బ్రదర్స్ స్పందించి కేంద్రానికి అవసరమైన కుర్చీలను వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రాంబాబు,జగదీష్ గౌడ్,కుంజా రాజేష్,మడివి హరినాథ్,కుంజ సురేష్, శ్యాంప్రసాద్,నరసింహారావు,కణితివెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా మంత్రి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు

దమ్మపేట రూరల్ అక్టోబర్ 28 (ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర



సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం మల్లారం రోడ్ లో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చినశెట్టి చిట్టిబాబు, చిన్న శెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, పగడాల రాంబాబు, పెదబాబు, కందుల వెంకటేశ్వరరావు, కృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఉదయం 9 నుండి 1గంట వరకూ విద్యుత్ అంతరాయం

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట పట్టణ పరిధిలో నేటి నుండి నాలుగు రోజుల పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఇందుకు వినియోగదారులు సహకరించాలని విద్యుత్‌శాఖ అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట పట్టణంలో నూతన కరెంట్ వైర్ పనుల్లో భాగంగా నేడు అనగా బుధవారం నుండి శనివారం అనగా ( 29.10.2025 నుండి 01.11.2025 ) వరకూ వినాయకపురం రోడ్‌లోని పోలీస్ స్టేషన్ నుండి పెద్ద రైస్‌మిల్ వరకూ గల ఓల్డ్ ఆంధ్రాబ్యాంక్ వీధి, దండంతుల బజార్, గాంధీ బొమ్మ సెంటర్, ముస్లిం బజార్, చిన్నంశెట్టి బజార్, తూర్పు బజార్, వడ్డెర బజార్, అంబేద్కర్ నగర్, గౌడ బజార్, తిరుమల నగర్, శివయ్య గారి బజార్, గుర్రాల చెరువు రోడ్ బజార్ కు ఉదయం 9గం నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని నారంవారిగూడెం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం నోట్ పుస్తకాలు, ప్యాడ్‌లు, పలకలు, వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిల్స్ కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ముందుగా పాఠశాలలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు పొంగులేటి బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిచ్చుకల నరేంద్ర, నారం కృష్ణ, మంగ గోవింద్, నరదల లక్ష్మయ్య, అనిల్, మణికంఠ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

ఏన్కూరు,అక్టోబర్ 28, ప్రభాత వార్త :

వర్ధిల్లు వెయ్యేళ్లు..జీవించు నూరేళ్లు..తరించే నీ వాళ్లు..స్మరిస్తూ అయినోళ్లు..నేల త ల్లి గొంతు ఎత్తి పల్లెలన్నీ పల్లవించి తెలిపినాయి నీకు ఈ క్షణం జన్మదిన శుభా కాంక్ష లే అంటూ మం డలంలో ఊరువాడ తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం..సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను అటహాసంగా నిర్వ హించారు.మండల కేంద్రమైన ఏను కూరులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ న రేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జనహృదయనేత..పేదప్ర జల పాలిట ఆశాజ్యోతి..రాజకీయ దురంధరుడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జ న్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు.ముందుగా కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం మండల ములోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిలో రోగులకు..సిబ్బందికి పం డ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు..సుఖ



సంతోషాలతో..ఆయురా రోగ్యాల తో ఇ లాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షి ంచా రు.నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటు పడడంలో భగ వంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షి ం చారు. మంత్రి పొంగులేటి శ్రీ నివాస్ రెడ్డి సేవలు మరువలేనివని..ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచే మహా నా యకుడు అని కీర్తించారు.ప్రజల మధ్య ఉంటూ..ప్రజల కష్ట సుఖాలతో పాలు పంచు కుంటూ నేనున్నానంటూ ధైర్యం ఇచ్చే ఏకైక నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అ ని కొనియాడారు.నిరంతరం పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారాన్నికి కృ షి చేస్తూ..ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఆయన రాబోయే రోజుల్లో రాజకీయంగా అనేక మైన ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షి ంచారు.ప్రజల గుండెల్లో నిలిచిన శ్రీనన్న ప్రజల దీవెనలతో గెలిచి మం త్రి అయ్యారని..అదే దీవెనలతో భగవంతుడు ఆశీర్వాదంతో ప్రజలకు మరింత సేవ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గార్ల ఒడ్డు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వ రరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాంనాయక్, భూక్యా లాలు నాయ క్,మేడా ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు,నిమ్మల నాగేశ్వరరావు, చందమామ నరసింహారావు,గిద్దగిరి సత్యనారా యణ, నల్లమల శివకుమార్,పఠాన్ మజీద్ ఖాన్, మాలోతు నరసింహారావు,మొగిలి నాగ రాజు, శివశంకర వర ప్రసాద్,కట్టా సత్యనారా యణ,స్వర్ణ ప్రహ్లాదరావు,సాయి,గాలిబ్,భూక్యా చందులాల్, నన్నేఖాన్,మాదినేని లెనిన్, బాదావత్తు వెంకన్న, రాచబంటి పిచ్చయ్య,గోళ్ల చిన్నస్వామి,సురేషు,భగ్గు, భూక్యా హరిలాల్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత గాలికుంట వ్యాధి నివారణ కార్యక్రమం

వైరా టౌన్ అక్టోబర్ 28 (ప్రభాతవార్త)



వైరా మండలం గండగల పాడుగ్రామంలో జరుగుతున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం భాగంగా జిల్లా పశు వైద్యాధికారి బోడపూడి శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో 11 తెల్ల జాతిపశువులు 195 నల్ల జాతిపశువులకు మంగళవారం టీకాలు వేశారు. దీనిలో భాగంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ. ఈ గాలికుంటు వ్యాధి సంకరజాతి పశువుల్లో ఈ వ్యాధి త్రీవత ఎక్కువగా ఉంటుంది వ్యాధి సోకిన పాడి పశువుల లో పాల దిగుబడి గణనయంగా తగ్గుతుంది. ఈ వ్యాధి ఎక్కువగా మార్చి ఏప్రిల్ మరియు ఆగస్టు సెప్టెంబర్ మాసాల్లో వస్తుంది. లక్షణాలు నోరు మరియు గిట్టలు బొబ్బలు వస్తాయి జ్వరం త్రీవత 104డిగ్రీల నుంచి 106 డిగ్రీల వరకు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల సిబ్బంది మరియు గోపాలమిత్ర వి ఎల్ ఓ కే కృష్ణకుమార్, జేవివో సురేష్, రామలింగ స్వామి, ఎల్ ఎస్ ఏ రాము, చుక్కారావు, రవీందర్,వి ఏ ప్రకాష్, గోపాలమిత్రులు కృష్ణ ప్రభాకర్ నరేష్ వెంకయ్య. తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

వైరా టౌన్ అక్టోబర్ 28 (ప్రభాత వార్త)

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా మంగళవారం వైరా మండల కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్, సొసైటీ డైరెక్టర్ బోర్ర రాజశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులు ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు. అంతకుముందు వైరా పట్టణంలో అయ్యప్ప స్వామి టెంపుల్ నుండి రింగ్ రోడ్డు వరకు. పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు అత్యంత భారీగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఇండోర్ స్టేడియం దగ్గర జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర మంత్రి



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజల ఆశాజ్యోతి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం కార్యకర్తలకు నాకు ఆనందంగా ఉందని సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ అన్నారు. శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడంతో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహం నింపింది ఈ జన్మదిన వేడుకల కార్యక్రమాల్లో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,



రాష్ట్ర పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణ, మిట్టపల్లి నాగి, సయ్యద్ అన్వర్, దార్నా రాజశేఖర్, మచ్చ బుజ్జి, బానోతు లక్షీ ్మబాయి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేచర్ల సత్యం, కట్ల నాగరాజు, ఐలూరు శ్రీనివాస్ రెడ్డి, సైదులు, చెరుకూరి కిరణ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



కారేపల్లి,అక్టోబర్ 28 ప్రభాతవార్త

ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ్రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి నిండా నూరేళ్ల ఆయుష్ ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ నందు శ్రీనన్న జన్మదిన వేడుకలు అభిమానులు నాయకులు మధ్య ఇమ్మడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రజా నేతగా, అభివృద్ధి ప్రధాతగా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి శీనన్న అన్నారు. ప్రజాభిమానం చూరగొన్న శ్రీనన్న అందరి హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్సా ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు మహిళ నాయకురాలు పగడాల మంజుల, ఇమ్మడి రమాదేవి భాగం రూప నాగేశ్వరరావు, నాగళ్ళ జగన్ ఆలోత్ ఈశ్వరి నందరాజు పప్పుల నిర్మల , వీసాల ఛాయాదేవి బానోత్ రామ్మూర్తి నాయక్, చంద్ర ప్రకాష్, గుగులోతు భీముడు ్, అజ్మీర్ నరేష్ నాయక్,మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను నాయక్, పోల గాని శ్రీనివాసరావు అజ్మీర నరేన్ సైదులు చాగంటి వెంకటేశ్వర్లు కురసం సత్యనారాయణ మల్లేష్ యాదవ్,గూగులోత్ సంతోష్,మజీద్ పాషా షఫీ,మేదరి ప్రతాప్,ఎండి అనీఫ్,తాజుద్దీన్,మాజీ ఎంపిటిసి అలోత్ ఈశ్వరి నందరాజ్,షఫీ, రమేష్, వాంకుడోత్ గోపాల్ నాయక్,యాకూబ్ అలీ,డేగల ఉపేందర్,కురసా పోలగాని శ్రీను,తాజుద్దీన్,రామారావు,సైదులు,తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

వైరా టౌన్ అక్టోబర్ 28 (ప్రభాతవార్త)

వైరా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రస్తుత పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కోసం వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరిం చాలని, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. మంగళవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలి కోరుతూ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను ప్రభుత్వం బలోపేతం చేయాలని, నిరుపేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి అన్నారు. శిధిలవ్యవస్థలో ఉన్న పాత భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని, ఇంజనీరింగ్ అధికారులు అంచనా వేసిన 3.5 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేయాలని, విద్యార్థులకు లైబ్రరీ ఏర్పాటు చేయాలని, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మంజూరు చేసిన 25 లక్షల నిధులను వెంటనే విడుదల చేసి అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఫిజికల్ డైరెక్టర్ పోస్టును భర్తీ చేయాలని, బాలబాలికలకు ఎస్ఎం హాస్టల్ స్వంత భవనాలు నిర్మించాలని, విద్యార్థులకు మరుగుదొడ్లను నిర్మిం చాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ మంజూ రు చేయాలని, వైరా లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని, సైన్స్ విద్యార్థులకు ల్యాబ్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు గేమ్స్ మెటీరియల్ ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయింపు చేయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, తుము సుధాకర్, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు పాల్గొన్నారు.

# టీజేఏసీ అధ్యక్షుడు షేక్ పాషా బిజెపిలో చేరిక

వైరా టౌన్ అక్టోబర్ 28 (ప్రభాతవార్త)

వైరా కు చెందిన తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు షేక్ పాషా బిజెపి తీర్థం తీసుకున్నారు. వైరాలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు కండవా కప్పి పాషాను పార్టీలోకి ఆహ్వానించారు. కోటేశ్వరావు మాట్లాడుతూ వైరా కు చెందిన పట్టణ ప్రము ఖులు మాజీ వార్డ్ మెం బర్ షేక్ పాషా రాజకీయ కుటుంబం నుంచి వచ్చినవాడని మూడు దశాబ్దాల కాలంగా రాజకీయాల్లో షేక్ బాబు కుటుంబం రాజకీయాల్లో ఉంటూ వచ్చిందని ఆస్ఫూర్తితోనే పాష రాజకీయాల్లోకి వచ్చి రాజకీయంగా సామాజికపరంగా ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారని తెలంగాణ ఉద్యమంలో జేఏసీగా



పాషాపాత్ర మరువలేనిదని అన్నారు. అనంతరం షేక్ పాషా మాట్లాడుతూ బిజెపి లో అంకితభావంతో పని చేస్తానని వైరా మండలంలో పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తానని అంకితభావంతో పట్టుదలతో క్రమశిక్షణతో పార్టీలో కొనసాగుతానని ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి తొండిపు సైదేశ్వర రావు, కిసాన్ జిల్లా నాయకులు చింతనిపు రామారావు తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణిలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు..

**సత్తుపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలో సింగరేణి జే.వి.ఆర్ ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి , కిష్టారం ఓసి , మైన్ లలో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ , సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తుల అందరితో కలిసి కేక్ కటింగ్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఇటీవల జరిగినటువంటి సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం రీజియన్ లో ఇల్లందు , కొత్తగూడెం ,



మణుగూరు , కార్పొరేట్ ల గెలుపుకు కృషి చేశారని తెలియజేస్తూ వారికి యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజాసేవలో అలుపెరుగని నాయకుడు , పేదల పాలిట పెన్నిధి , జన హృదయ నేత ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ స్పందించే నాయకుడు , అన్న అంటే నేనున్నానని భరోసా ఇచ్చే నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి వివిధ కమిటీ నాయకులు , ఉద్యోగులు , డి.ఎల్.ఆర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు క్యాష్ అవార్డులు అందించిన డీఎం..

**సత్తుపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధి కోసం విశేషంగా కృషిచేసిన 21 మంది ఉత్తమ ఉద్యోగులకు క్యాష్ అవార్డులను డిపో మేనేజర్ ఊటుకూరుసునీత మంగళవారంఅందించారు.డిపోలో అత్యధిక ఈ, పీ,కే,తెచ్చిన కండక్టర్లు, కే,ఎం,పి,ఎల్ ,తెచ్చిన డ్రైవర్లకు క్యాష్ అవార్డులు, ప్రశంశా పత్రాలను ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు తో కలిసి ఆర్టీసీ డీఎం ఊటుకూరి సునీత అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి అత్యధిక ఈపీకే తో పాటు



కేఎంపీఎల్ తీసుకు రావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పీ విజయశ్రీ, ఎంఎఫ్ ఎస్ సాహితీ, అవార్డులు అందుకున్న ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**పెనుబల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 28:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్కే ఫంక్షన్ హాల్లో భారీ కేక్ ని కట్ చేసి మంత్రి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. పెనుబల్లి మండలంలోని గ్రామ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కిసాన్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు భారీగా చేరుకుని



పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పెనుబల్లి ప్రభుత్వాసుపత్రిలోని పేషెంట్లకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

**కల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

కల్లూరు పట్టణంలో గల టిటిడి కళ్యాణ మండపంలో మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కల్లూరు మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి 49 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి , షాదీముబారక్ మొత్తం రూ. 49,05,684/ రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ , పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్ ఉన్నదని దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్



అజయ్ కుమార్ యాదవ్, తహశీల్దార్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు పట్టణ,మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పొంగులేటి జన్మదినం సందర్బంగా అయ్యప్పలకు అన్నదానం

**కల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, పౌర సరఫరాల సమాచార శాఖల మంత్రి, ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పొంగులేటి, మువ్వా ఆధ్వర్యంలో కల్లూరు మండలంలోని అయ్యప్ప లకు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాటేపల్లి కిరణ్ కుమార్, మట్టూరు జనార్ధన్



తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## అయ్యగారు పేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే..

**సత్తుపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణం అయ్యగారి పేటలో ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మంగళవారం ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. మొంథా తుఫాను కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు



తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.. .ఈ కార్యక్రమంలో కోపరేటివ్ చైర్మన్ చల్లగుళ్ళ కృష్ణయ్య, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, ఏ డి ఏ శ్రీనివాస్ రెడ్డి, సీఈఓ వెంకటరత్నం, సత్తుపల్లి మండల పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, గాదె మో చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి,సత్తుపల్లి పట్టణం, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు..

**- ఆర్టీసీ డీఎం ఊటుకూరి సునీత..**

**సత్తుపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త :**



అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునీత తెలిపారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి ఆదేశాల మేరకుఅగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు, నివారణ పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో మంగళవారం అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. సత్తుపల్లి అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్స్ కు అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలననే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపైఅగ్నిమాపక అదనపు అధికారి వై వెంకటేశ్వర రావు సిబ్బంది కి పలు సూచనలుఅవగాహన కల్పించారు.గ్యాస్ లీకైన సమయంలో, ప్రమాదాల్లో గాయపడినవారికి ప్రథమ చికిత్స, ముఖ్యంగా ఇళ్లలోని వంట గదిలో గ్యాస్ లీకేజ్ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను అదుపులోకి తీసుకొచ్చే పరికరాలు, ఏ సమయంలో ఎలాంటి పరికరాలు ఉపయోగించాలన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఏదైనా అగ్నిప్రమాదంసంభవించినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందించాలన్నారు. అప్రమత్తతతోనే ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పీ విజయశ్రీ, ఎంఎఫ్ సిలివేరు సాహితీ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**కల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో ఐకెపి శ్రీ రాజీవ్ చైతన్య గ్రామ మెప్మా గ్రామ సమాఖ్య ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి , కల్లూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కుసునూరి బాల నాగేశ్వరరావు, గుండ్ల రవీంద్ర ఎస్కే తురాబ్ అలీ, తహశీల్దార్,ఏపిఎమ్, సిసి, కల్లూరు గ్రామ సమాఖ్యులు, సత్తి శివనాగలక్ష్మి , జి హారిక బుక్ కీపర్, చంద్రకళ ఆదిలక్ష్మి , పరహానా బేగం, పట్టణ, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..






# ఘనంగా మంత్రి పొంగులేటి పుట్టినరోజు వేడుకలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):*

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం నేలకొండపల్లి నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నుంచి పీఎస్ఆర్ సెంటర్ వరకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో మోటార్ బైకులతో నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం, స్థానిక పిఎస్ఆర్ సెంటర్ వద్ద బర్త్ డే కేకును మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పులిహోర పంపిణీ చేశారు. అనంతరం, జరిగిన



సభలో తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. పాలేరు ప్రజల పెద్ద కొడుకుగా ఉండి ప్రజల కష్టాలను తీరుస్తున్నారని ఆయన చెప్పారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తున్న గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, మైసా శంకర్, గుండా బ్రహ్మం, కడియాల నరేష్, నెల్లూరి భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు,



జెగ్రిపోతుల సత్యనారాయణ, వంగవీటి నాగేశ్వరరావు, నంబూరి రామారావు, జెగ్రిపోతుల అంజని, యడవల్లి నాగరాజు, కుక్కల హనుమంతరావు, మేళ్లచెరువు నాగేశ్వరరావు, ఆరెకట్ల గురవయ్య, మీసా నాగేశ్వరరావు, కొమ్మూరి నరేష్, వాకా శ్రీనాద్, చిట్టెంచెట్టి వెంకటేష్, యర్రబోయిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ.**

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 28(ప్రభాత వార్త)*

రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలను తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చావ శివరామకృష్ణ ఆధ్వర్యంలో వందలాదిమంది కార్యకర్తలు సమక్షంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొక్కిరేణి స్టేజి వద్ద నుండి మహిళలు కోలాటంతో కార్యకర్తల నడుమ ఎంతో ఉత్సాహభరితంగా జై శీనన్న, జై శివన్న అనే నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అందరి అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ, నిత్యం పేద ప్రజల శ్రేయసు కోసం పాలేరు అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని, ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలను ఎన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా క్షేత్రంలో తనదైన శైలిలో పాత్ర పోషించి ప్రజలకు సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. శీనన్నతో ఉన్న అనుబంధాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, బత్తుల రవికుమార్, తాటికొండ కిరణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము, జడల రమేష్, సిరి గద్దె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్, మండల కో ఆప్షన్ షేక్ సైఫుద్దీన్, పొట్ల కిరణ్, గోళ్ళ లింగయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్, మేకల సైదులు, వెన్నం సుధాకర్ రెడ్డి, ముక్క పాటి నాగేశ్వరరావు, పుసులూరి సురేష్, పోలేపొంగు నరసింహారావు, చామకూరి శ్రీనివాస్, షేక్ సలీం, గుగులోత్ సురేష్, తిమ్మిడి వెంకట్, సోమనబోయిన మహేష్, జడల రమేష్, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# టి.యు.సి.ఐ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**టి.యు.సి.ఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య పిలుపు**

*నేలకొండపల్లి, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):*

వచ్చే నవంబర్ 9వ తేదీన నేలకొండపల్లి నందు జరుగు టి.యు.సి.ఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని టి.యు.సి.ఐజిల్లా కార్యదర్శి జి.



రామయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి నందు టి.యు.సి.ఐ పాలేరు ఏరియా కమిటీ సమావేశం సంఘం నాయకుడు పెద్దపాక వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టి.యు.సి.ఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య మాట్లాడుతూఈ రాజకీయ శిక్షణా తరగతులు కార్మిక వర్గాన్ని చైతన్యం చేయడానికి ఎంతో ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరస్తున్నాయని ఆయన విమర్శించారు. ఇటువంటి పరిస్థితులలో కార్మిక వర్గం రాజకీయాలు నేర్చుకొని పాలకవర్గాలకు తగిన బుద్ధి చెప్పేందుకు కార్మికులు చైతన్యవంతులై పోరాడాలన్నారు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టి.యు.సి.ఐ పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్, నాయకులు యడ్లపల్లి ఉపేందర్, లెనిన్, ఆజాద్, జి.మాధవరావు. వెంకటేశ్వర్లు, వీరంకి వెంకన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

# స్వగ్రామం చేగొమ్మలో పర్యటించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..

**గ్రామస్తుల యోగ క్షేమాలు తెలుసుకుని..**

**పాఠశాల భవనం పరిశీలన ..**

**సాదర స్వాగతం పలికిన..**

**సొంతూరు ప్రజలు ..**

**అండగా ఉంటానని అభయమిచ్చిన రామ సహాయం**

*కూసుమంచి, అక్టోబర్ 28 (ప్రభాతవార్త) :*

ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం తన స్వగ్రామమైన చేగొమ్మకు వెళ్లి.. గ్రామ పెద్దలను, వృద్ధులను పలకరించి..ఊరి ప్రజల యోగక్షేమాలు తెలుసుకుని.. నేనున్నానంటూ భరోసా నింపారు. సొంతూరి పర్యటనకు వచ్చిన ఎంపీకి గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. " పెద్దాయన ఎలా ఉన్నావ్..? ఆరోగ్యం బాగుంటుందా..?" అంటూ పెద్దలతో మాట్లాడి, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. తొలుత కాంగ్రెస్ నాయకులు బొలికొండ శ్రీను తండ్రి బొలికొండ వెంకన్న ఇటీవల చనిపోగా.. వారి నివాసానికి వెళ్లి వెంకన్న చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ప్రభుత్వ పాఠశాలకు ఇచ్చిన తమ భవనం పరిశీలచేగొమ్మ గ్రామంలో.. దశాబ్దాల కిందట ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన స్వగృహాన్ని ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పరిశీలించారు. తరగతి గదులను, నిరుప యోగంగా ఉన్న పై అంతస్తును పరిశీలించి.. అవసరమైన మరమ్మతులు చేయిస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, చేగమ్మ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రాధాకృష్ణ తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు కొం దవర్తి సురేష్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులు అప్రమత్తంగా ఉండాలి....

**ఏవో రామడుగు వాణి**

*కూసుమంచి, అక్టోబర్ 28 (ప్రభాతవార్త) :*

తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురవ ఉన్నాయని వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల ఏవో రామడుగు వాణి రైతులకు సూచించారు. కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో మంగళవారం వరి మంగళవారంపొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులెవరు పంట కోతలు చేపట్టరాదని , పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని సూచించారు. వరి కోతలు మొదలవుతున్నందున కోతల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, త్వరలో ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్, రైతులు పాల్గొన్నారు.



# కపాస్ కిసాన్ యాప్ పట్ల అవగాహన ఉండాలి

**కూసుమంచి ఏడీఏ సతీష్**

*కూసుమంచి, అక్టోబర్ 28 (ప్రభాతవార్త) :*

కపాస్ కిసాన్ యాప్ గురించి రైతులు అవగాహన కలిగి ఉండాలని కూసుమంచి ఏడిఏ సతీష్ సూచించారు. కూసుమంచి మండలంలోని నేలపట్ల గ్రామంలో మంగళవారం కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ రైతులకు కపాస్ కిసాన్ ఆప్ గురించి అవగాహన కల్పించారు. రైతులు పత్తి అమ్మడానికి స్లాట్ ఏ విధంగా బుక్ చేసుకోవాలి, ఫోన్ నెంబర్ అప్డేషన్ మొదలగు వాటి గురించి రైతులకు వివరించారు. సీసీఐ కేంద్రాలలో ప్రత్తి అమ్మదలచిన రైతులు ముందుగానే ఏఈఓ ల వద్ద తేమశాతం పరీక్షి ంచుకొని వెళ్లాలని, తేమ శాతం ఎనిమిది నుండి 12 శాతం లోపల ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణాధికారులు వంశీ, నవీన్, రైతులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

### రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




కొత్తగూడెం, అక్టోబర్ 28 (ప్రభాతవార్త): జిల్లా వ్యాప్తంగా తుపాను ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో విస్తారమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని పల్లెలు, పట్టణాలు, నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, తక్కువ ఎత్తు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరే అవకాశం ఉండటంతో అటువంటి ప్రాంతాల్లో నివసించే వారు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులు, వంతెనలు, చెరువులు, వాగులు దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు అవసరమైతే బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల, చెట్లు కూలిన ప్రదేశాల్లో ప్రజలు చేరరాదని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో విస్తారంగా సాగు చేసిన వరి పంట కోతలకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో రైతులు రాబోయే రెండు మూడు రోజులపాటు కోతలను వాయిదా వేసుకోవాలని ఆయన తెలిపారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత ప్రదేశాలకు తరలించి, ఎత్తయిన ప్రదేశాల్లో నిల్వ చేయాలని సూచించారు. కోసిన పంటపై టార్పాలిన్ లేదా ఇతర కవర్‌లతో కప్పి వర్షపు నీరు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పంటను నష్టపోకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఆర్థిక నష్టాలను నివారించుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. పంట నిల్వ కేంద్రాల వద్ద నీరు చేరకుండా మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## ఆన్లైన్ ఓపెన్ హౌస్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాలు నియంత్రణలో ఉన్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవాలను (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని సిటీ ఆర్మ్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.పోలీసులు వినియోగించేఫింగర్ ప్రింట్ యూనిట్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిలాలు శ్రమించే తీరు, పనివిధానం, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.చోరీలు, హత్యలు మాదకద్రవ్యాలను జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్ హ్యాండ్లర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి. పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, పనితీరును వివరించారు.కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్,ఆర్ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్,ఐటి కోర్ టీమ్ హేమనాథ్ పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.కళావతి భాయి

ఖమ్మం వైద్య విభాగం,అక్టోబర్28 (ప్రభాతవార్త)

దావఖానకు వచ్చిన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి. కళావతి భాయి అన్నారు. మంగళవారంపొలగూడెం బస్తీ దవాఖాన, మల్లెమడుగు ఆమ్ సెంటర్ లను సందర్శించారు. దవాఖానలో పేషంట్ ఓ.పి. రిజిస్టర్ తో పాటు ఇమ్యూనైజేషన్ రిజిస్టర్లను పరిశీలించారు. దవాఖానకు వచ్చిన రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. డాక్టర్, సిబ్బంది పనితీరు గురించి, అందుతున్న సేవల గురించి, ఇస్తున్న మందుల గురించి తెలుసుకున్నారు. ఫార్మసీ, ల్యాబ్ విభాగాలను తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో వుండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సమయపాలన పాటించాలని, సిబ్బంది చురుగ్గా వుండాలని, హాస్పటల్ వాతావరణాన్ని ఆహ్లాదంగా ఉంచాలని, పేషంట్ల సేవల కోసమే మనం విధులు నిర్వర్తిస్తున్నామని, విధుల్లో నిర్లక్ష్యం పనికిరాదని, రిపోర్టను ఆన్లైన్, ఆఫ్లైన్ లో ఆలస్యం చేయకుండా పంపించాలని, మందులను సరైన విధంగా భద్రపరచాలని తెలిపారు.అనంతరం మల్లేమడుగు ఆమ్ సెంటర్ ను సందర్శించి మెడికల్ ఆఫీసర్‌కు, సిబ్బంది కి పలు సూచనలు చేశారు.

### నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా

# చర్యలు తప్పవు

### కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

### జిల్లా ఎస్పీ ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త)

నిషేధిత గంజాయిని రవాణా చేసే వారిపైనే కాదు,గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని, "చైతన్యం(డగ్స్ పై యుద్ధం" కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ రవాణాను అరికట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఎస్పీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.చైతన్యం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లాలోని సిఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మరో రోజు దిశ సమావేశం నిర్వహణ

### ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

### ఖమ్మం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించిన ఎంపి

ఖమ్మం, అక్టోబర్ 28, ప్రభాతవార్త :



దిశ సమావేశం మరో రోజు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాం రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాం రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..పరిశ్రమలు, పౌర సరఫరాల శాఖపై గత దిశ సమావేశం లో తీసుకున్న నిర్ణయాల అమలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరో రోజు దిశ సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ వైద్యం..ప్రాణానికి ప్రమాదం..!

**ఆరోగ్య సమస్యలపై ఇంటర్ నెట్ లో బాధితుల పరిశోధన. వైద్యులు వద్దకు వెళ్లక ముందే రోగులపై సొంతంగా నిర్ధారణ. ఫలితంగా కొత్త సమస్యలు తెచ్చుకుంటున్న రోగులు.**

ఏన్కూరు,అక్టోబర్ 28, ప్రభాతవార్త :

ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తుందంటే చాలు ఆలస్యం లేకుండా దానిని గూగుల్లో శోధిస్తున్న విద్యావంతులు ఎక్కువయ్యారు.వైద్యుడి వద్దకు వెళ్లకముందే గూగుల్లో పరిశీలించి తమకు పలానా వ్యాధి సోకిందని సొంతంగా నిర్ధారణకు వస్తున్నారు.డా క్టర్ వద్దకు వెళ్లక తమకు ఏ వ్యాధి వచ్చిందో..చెప్పే వారి సంఖ్య ఇటీవల కాలంలో పె రిగారని వైద్యులు పేర్కొంటున్నారు.అంతే కాదు డాక్టర్ మందులు రాసిన తర్వాత ఆ మందులు గురించి గూగుల్ లో చూసి ఏమైనా దుష్ఫలితాలు వస్తాయని తెలిస్తే చాలు వాటిని పక్కన పడేస్తున్నారు. ఫలితంగా వారికి వచ్చిన జబ్బు ముదిరి పోతు ందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇడియట్ (ఇంటర్నెట్ డేరేవ్ డి ఇన్ఫ ర్మేషన్అబ్ స్ట్రక్షన్ (ట్రీట్మెంట్) సింద్రోమ్తో బాధపడుతున్న వారు రోజు రోజుకు పెరుగు తున్నారని.. కోవిడ్ సమయములో గూగుల్ లో పరిశోధన ఎక్కువగా జరిగిందని వై ద్యులు పేర్కొంటున్నారు.కొని తెచ్చుకుంటున్న సమస్యలు..ప్రతి విషయాన్ని గూగుల్ లో సెర్చ్ చేయడం ద్వారా కొత్త సమస్యలు కొని తెచ్చుకుం టున్నారని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. మందులు జబ్బు విషయంలో ఏమై నా సందేహం ఉంటే వైద్యుని అడిగి నివృత్తి చేసుకోవాలే కానీ..గూగుల్ ను ఆశ్రయిం చడం సరికాదని సూచిస్తున్నారు.

ఒక మందు వాడినా..లక్ష మందిలో ఒకరు దుష్ఫలి తాలు వచ్చిన..గూగుల్లో పెడుతుంటారని..దానిని చూసి మందు వాడుకుంటే జబ్బు ముదిరి ప్రాణాల మీదకు వస్తుందని హెచ్చరిస్తున్నారు. కామన్ మందు క్రోసిన్ కు దు ష్ఫలితాలు ఉన్నట్లు గూగుల్ లో ఉంటుందని పేర్కొంటున్నారు.అది మంచి పద్ధతి కాదని మానసిక వైద్యులు సూచిస్తున్నారు.డాక్టర్ గా మారిన గూగుల్..కొంత మంది చదువుకున్న వారు ఏదైనా జబ్బున బారిన పడితే వెంటనే గూగుల్ లో సెర్చ్ చేసి మందులు వాడేస్తున్నారు. ఆ మందులను కూడా ఆన్ లైన్లోనే తీసుకుం టున్నారు.ఇది సరైన విధానం కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.ఆ జబ్బుకు చికి త్స సరిగా జరగకపోతే ప్రాణాల మీదకు వస్తుందంటున్నారు.గూగుల్ డాక్టర్ గా మా రిన వారు ఇడియట్ అనే సింద్రోమ్తో బాధపడుతున్నట్లు గుర్తించాల్సి ఉందన్నారు. జబ్బు చేసిన వ్యక్తి వ్యవహార శైలి.. మానసిక పరిస్థితిని కుటుంబ సభ్యులు అంచ నా వేయాల్సి ఉందని సూచిస్తున్నారు.కొన్ని రకాల మానసిక జబ్బులు..సెక్స్ సామ ర్థం పెరిగేందుకు వాడే వయాగ్రా వంటి వాటి గురించి కూడా ఎక్కువగా గూగుల్ లో సెర్చ్ చేస్తున్నట్లు వైద్యులు వివరిస్తున్నారు.అవసరం మేరకే టెక్నాలజీని వాడాలి..గూగుల్ వంటి ఇంటర్ నెట్ టెక్నాలజీని అవసరం మేరకు మాత్రమే వాడాలి.జబ్బు చేసినప్పుడు వైద్యుడిని సంప్రదించకుండా గూగుల్ లో చూసి జబ్బును నిర్ధారించ డం..మందులు వాడటం సరైన పద్ధతి కాదు.కొంతమంది వైద్యుడు రాసిన మందుల ను సైతం గూగుల్ సెర్చ్ చేసి..అక్కడ ఉన్న దుష్ఫలితాలను చూసి వాడటం మానే స్తున్నారు.దీంతో జబ్బు ముదిరి ప్రాణాలు మీద తెచ్చుకుంటున్నారు.కోవిడ్ సమయ ములో ఇలాంటి సంఘటనలు ఎక్కువగా చూశాము.ఏదైనా సమస్య ఉంటే వైద్యుడి ని సంప్రదించి పరిష్కరించుకోవాలి. రోగులే వైద్యులకు చెబుతున్న వైనం..ఏదైనా జబ్బు చేసి వైద్యుని వద్దకు వచ్చి కొంతమంది రోగులు తమకు వచ్చిన వ్యా ధి ఏమిటో చెప్పేస్తున్నారు.గూగుల్ లో చూశా మండి..దానికి చికిత్స ఇవ్వండి..అని అడుగుతున్నారు.అసలు లక్షణాలు చెప్పమాటే ఏదేదో చెబుతున్నారు.గూగుల్ లో అంత ఖచ్చితమైన సమాచారం ఉంటుందని చెప్పలేము.ఎవరి అనుభవాలనైన దా నిలో షేర్ చేసుకోవచ్చు.పారాసెట్మల్ మందుకు కూడా గూగుల్లో సైడ్ ఎఫెక్ట్స్ ఉన్న ట్లు చూపుతుంది.వైద్యులు పారాసెట్మల్స్ కామన్ మందుగా సిఫార్సు చేస్తారు.చాలా మంది గూగుల్ లో కొత్త సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు.

# ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశం

కారేపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త

డ్రైనేజీ సమస్యతో రహదారి మార్గంపై వరద నీరు ఉండడంతో పడుతున్న ఇబ్బందులను పరిశీలించడానికి వచ్చిన డిప్యూటీ సీఈవో నాగ పద్మజ వారం రోజుల్లో సమస్య పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్కు ప్రతిపాదనలు పంపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో డ్రైనేజీ సమస్యతో పడుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని కోరుతూ కోటి సరళ ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి యందు ఫిర్యాదు చేయగా మంగళవారం డిప్యూటీ సీఈఓ నాగ పద్మజ సందర్శించారు. రహదారి మార్గంపై ఏర్పాటుచేసిన డ్రైనేజీలను పరిశీలించడంతోపాటు ఇబ్బందులు పడుతున్న పలు కుటుంబాల వారిని సమస్య అడిగి తెలుసుకున్నారు. గతంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీలను లోతుగా త్రవడంతోపాటు గ్రామం బయటకు వరద నీరు పోయేలా చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైనేజీలను మట్టితో పూడ్చవద్దని సూచించారు. వివరాల్లోకెళ్తేఅస్తవ్యస్తంగా డ్రైనేజీలో నిర్మాణం చేపట్టడంతో స్వల్ప వర్షం వచ్చిన వరద నీటితో రహదారి మార్గం చెరువులను తలపిస్తున్నాయిఈ వరద నీరు ఎటు వెళ్లే మార్గం లేక రహదారిపైనే మూడు అడుగుల లోతు నీళ్లు నిలుస్తున్నాయి. ప్రధాన రహదారి మార్గము నందు రైస్ మిల్లు





సమీపంలో భారీ వరద నీరు నిలుస్తుండడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా రహదారి ప్రక్క గల గృహ యజమానులు రాంపుల్లాగా రోడ్లమీద నిర్మాణాలు చేపట్టటం ప్రధాన సమస్యల మారింది. దీంతో వాహనాలకు వరద నీరు పోవటానికి మార్గం లేకుండా పోతుంది. దీంతో పంచాయతీ సిబ్బంది తాత్కాలికంగా విద్యుత్ మోటార్ తో వరద నీరు తొలగించే ప్రక్రియ చేపట్టారు. అయితే విద్యుత్తు లేకపోతే నీరు తొలగించే అవకాశం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ మార్గంలో స్వల్ప వర్షం కురిసిన రహదారిపైనే నీరు ఉంటుంది. అయితే గతంలో రహదారి నిర్మాణం చేపట్టినప్పుడు డ్రైనేజీ ఏర్పాటు లోపభూయిష్టంగా ఉండటంతో మురికి నీరు సైతం దిగువ ప్రాంతాల్లో నిలవ ఉంటుంది. ఇదే రహదారి మార్గంలో రెండు ప్రాంతాల్లో వరద నీరు రహదారిపై ఉండటంతో స్థానిక ప్రజలు వర్షం వస్తే నానా ఇబ్బందులు పడటం పరిపాటయింది.బాధితురాలు సరళ మాట్లాడుతూ ఇటీవల కాలంలో వరద నీరు పూర్తిగా ఇళ్లలోకి రావడంతో నివాసయోగ్యం లేకపోవడంతో గ్రామంలో వేరే ప్రాంతంలో నివసించాల్సి వస్తుందని సమస్యను తొందరగా వ రిష్కరించాలనికోరారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం సందర్శించి పంచాయతీ రికార్డులను డిప్యూటీ సీఈవో పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో చెత్తాచెదారం లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. రహదారి మార్గాలపై ఎత్తుగా మరం పోయడం మెట్లు కట్టడం లాంటివి చేసే వ్యక్తులకు నోటీసులు ఇచ్చి తొలగించాలని ఆదేశించారు. గతంలో 15 ఫైనాన్స్ కు సంబంధించి పనులు చేసిన వివరాలను బుధవారం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ పి ఆర్ఏఈ నరేందర్ రావు పంచాయతీ కార్యదర్శి వాసం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి: అక్టోబర్ 28 ప్రభాతవార్త

కారేపల్లి రూరల్ సిఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నూనావత్ సాగర్ ను కాంగ్రెస్ నాయ కులు మంగళవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో గుగులోత్ భీముడు, హీరా లాల్ ,హర్ష నాయక్, నరేన్ , వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ లావుడియా రాజ్ కుమార్, సైదులు, మంగ్య నాయక్, గుగులోత్ రాజేష్, గుగులోత్ బాబు, గాంధీ, రాంచందర్ తదితరులు ఉన్నారు.



## ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా కారేపల్లి మండల వాసులు



కారేపల్లి: అక్టోబర్ 28 ప్రభాతవార్త

వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా కారేపల్లి మండలానికి చెందిన ఐదుగురు నియమితులయ్యారు.దీనిలో భాగంగా వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సమక్షంలో వారు ప్రమాణ స్వీకారంచేశారు.గుండ్లజగన్నాథం( సీతారాంపురం), లావుడియ రాజ్ కుమార్( భాగ్యనగర్ తండా ) ,ధనసరి సుమలత( పేరుపల్లి ),భూక్యా పద్మ (గిద్దేవారిగూడెం),పోతుల నరసింహారావు( రేలకాయలపల్లి)లు ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా నియమితులయ్యారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల , మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, మండల కాంగ్రెస్ నాయకులు గుగులోత్ భీముడు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్ష నాయక్, అజ్మీర వీరు ,సీతారాంపురం కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగన్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

కారేపల్లి: అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకే ప్రాధాన్యత ఇస్తానని ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని కారేపల్లి రూరల్ సీఐ నూనావత్ సాగర్ అన్నారు. కారేపల్లి సర్కిల్ కార్యాలయంలో మంగళవారం సీఐ మాట్లాడుతూ మండలంలోని ప్రధాన రెవిన్యూ గ్రామాలను త్వరలోనే సందర్శిస్తానని అన్నారు.ఎవరూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ వద్దని నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి వాటిని అమ్మడం, త్రాగడం, నేరమని, గంజాయి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్ కు పాల్పడవద్దని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎంతటి వారినైనా ఉపేక్షి ంచబోమని హెచ్చరించారు.

## తాళ్లగూడెం గ్రామ పంచాయితీకి రూ.లక్ష విలువ కల్గిన ఫ్రిజర్ బాక్స్ వితరణ



కామేపల్లి,అక్టోబర్ 28 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామ పంచాయతీకి, తాళ్ల గూడెం గ్రామ ఆడ బిడ్డ మలీదు పద్మవీరభద్రం వారి కుమా రుడు డాక్టర్ ఉదయ్ కిరణ్ ఆర్థిక సహకా రంతో రూ.లక్ష విలువ కల్గిన ఫ్రిజర్ బాక్స్ ను పుచ్చకాయల వెంకటరామయ్య (పెద్దగొల్ల)నారమ్మ ల జ్ఞాపకార్థం మంగ ళవారం గ్రామ పంచాయతీకి వితరణగా అందజేశారు.వితరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొని స్థానిక పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ కు ఫ్రీజర్ బాక్స్ ను అందజేశా రు.ఈసందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడు తూ గ్రామంలో సమస్యను గుర్తించి దాత లు ముందుకు వచ్చి ఫ్రీజర్ ను వితరణగా అందించడం అభినందనీయమన్నారు. దాతలు గ్రామంలో సమస్యలు పరిష్కరిం చే దిశగా పనిచేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో పుచ్చకాయల నారమ్మ వెంకట రామయ్య కుమారులు నాగరాజు,మంగ య్య,కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి,మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మ య్య,రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు పుచ్చకాయల అప్పారా వు,నల్లమోతు వెంకట నరసయ్య,పుచ్చ కాయల ప్రభాకర్,పుచ్చకాయల గోపాలరా వు,నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు, వారి కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురం లో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పొంగులేటి ముఖ్య అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో మంగ ళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభి మానులు పొంగులేటి అభిమానుల సమ క్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సం బరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పొం గులేటి శ్రీనన్న అభిమానులకు ఒక పం డుగ రోజు అని, పుట్టినరోజులు అందరికీ వస్తాయి, సంవత్సరాలు క్యాలెండర్లు మాత్ర మే మారుతుంటాయని, పుట్టినందుకు జీవితంలో ఏదైనా సేవ చేయాలని తపన పడేవాళ్లు కొంతమంది మాత్రమే ఉంటార ని, అలాంటి వ్యక్తుల జాబితాలో పొంగులే టి శ్రీనన్న అన్నా నాకు ఆపద ఉందని పిలిస్తే ఎక్కడ ఉన్నా మనకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సహాయం చేసే వ్యక్తి అని, అభివర్ణించారు.

ప్రజల కోసం నిత్యం శ్రమిస్తూ, చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి వ్యక్తిని గుర్తుపట్టి



పలకరించుకుంటూ క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ ఎవ రికి ఏమి కావాలో తెలుసుకుని వాటిని అక్కడికక్కడే పరిష్కరించుకుంటూ ముం దుకెళ్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు పొంగులేటి అని, నేడు మంత్రిగా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూ గతంలో ఎవరు చేయలేని విధంగా భూ సంస్కరణలు చేపట్టి ప్రతి యజమానికి భూమిపై శాశ్వతమైన హక్కు కల్పించే విధంగా సంచలనమైన నిర్ణయా లు తీసుకున్నారని, కాంగ్రెస్ పార్టీ మేనిఫె స్టోలో ప్రకటించిన విధంగా ఇల్లు లేని పేదలను గుర్తించి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ఎక్కడ అవినీతికి ఆస్కా రం లేకుండా, ఎవరికి డబ్బులు ఇవ్వకుం డా ప్రతి సోమవారం ఇండ్ల స్థితిని బట్టి డైరెక్ట్ గా ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు వేయడం జరుగుతుందని, ఒక మంత్రి గానే కాకుండా ఒక మహా వ్యక్తిగా దమ్ము ధైర్యం ఉన్న కీర్తిశేషులు దివంగత నేత డాక్టర్ వైయస్సార్ తర్వాత ఇలాంటి వ్యక్తిని చూస్తున్నామని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, బానోతు నరసింహ నా యక్, మేకపోతుల మహేష్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి సత్యం, మేక ల మల్లికార్జునరావు, ఎస్ కే రబ్బానీ పా షా, మేకల మహేష్ బాబు, శీలం పుల్ల య్య, గుగులోత్ రవి, డేరంగుల తిరపయ్య, రాయల నాగ శంకర్, చల్ల మల్లయ్య, భూ క్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, బండి లక్ష్మీ నర్సు, బండి ఉపేందర్, చల్ల పెద్ద మల్లయ్య, బండి ఎల్లయ్య, జలగం శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, బానోతు లక్ష్మ, చింతల వెంకటేశ్వర్లు, బొడ్డు లక్ష్మీనారాయణ తదితరులు భారీగా పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన ఎన్ ఆర్ ఐ ధరావత్ మోహన్ నాయక్

**కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** కామేపల్లి నుండి ఎన్ఆర్ఐ ధరావత్ మోహన్ నాయక్ ( ఆస్ట్రేలియా) భారీ ర్యాలీగా వెళ్లి భారతీయ జనతా పార్టీలో తన మిత్ర బృందంతో కలిసి మంగళవారం చేరారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఇల్లందు పెన్షనర్ భవన్ లో జరిగిన కార్యక్రమం లో బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో నేడు భారత దేశ గౌరవం, దేశ అభివృద్ధి వైపు దేశ ప్రజలు విదేశాల్లో ఉన్న భారతీయులు ప్రధాని మోడీ పట్ల అభిమానం చూపు తున్నారని, 85 శాతం యువత బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఇలాంటి చేరికలు జిల్లాలో కూడా మరిన్ని ఉన్నాయని, జిల్లాలో ఆ చేరికలతో బలపడి రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని అన్నారు. ధారావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ తాను విదేశాల్లో ఉన్నా



అక్కడ మన దేశం గౌరవం పెరగ డం చూసి, ఆనందపడ్డానని, అదే విధం గా దేశ అభివృద్ధి కూడా చూసి తాను పుట్టిన ఊరు, నియోజకవర్గంలో, జిల్లాలో కూడా అభివృద్ధి జరగాలని ఆశించి అది బీజేపీ పార్టీ, నరేంద్రమోదీ నాయకత్వమే సరైనదని నిర్ణయించుకుని బీజేపీలో చేరినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లాలో బీజేపీ పటిష్టానికి, అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర గిరిజన మోర్చా అధికారప్రతినిధి భూక్యా శ్రీను నాయక్, మండల అధ్యక్షులు జర్పల రామారావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్, జిల్లా నాయ కుడు వేముల వెంకట్ నారాయణ, పట్టణ అధ్యక్షులు సుచిత్ర పాసి, సీనియర్ నాయ కులు పోలూరి రామచంద్రయ్య, మిరియా ల వెంకటేశ్వర్లు, జిల్లా అధికారప్రతినిధి దోమల మహేశ్వర్, జిల్లా మహిళా మోర్చ నాయకురాలు పెద్దబోయిన సునీత, జిల్లనాయకులు పసుమర్తి సతీష్, జిల్లా యువమోర్చ నాయకులు సేనాపతి ముర ళీ కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు శివకుమార్, ఖండేల్ వాల్, టేకులపల్లి, బయ్యారం, మండలాల అధ్యక్షులు తేజావత్ శంభు, నాయిని శ్రీనివాస్, జర్పుల రామారావు, బాలాజీ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు

**కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సొంత భవనాలను నిర్మిస్తుందని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళను దశలవా రీగా మంజూరు చేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కామేపల్లి మండలంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి తో కలిసి విస్తృతంగా పర్యటించారు. పొన్నెకల్లు గ్రామంలో పేదలకు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించారు. బర్లగూ డెం గ్రామంలో ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధులు రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కొమ్మినేపల్లి రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసోత్స వ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెల్ బేబీ షో, పోషకాహార ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. చిన్నపిల్లల తల్లులు, గర్భి ణీ స్త్రీలు ఆరోగ్యకరమైన పోషకాహారాన్ని తీసుకోవాలని కోరారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం అందించే పౌష్టికా హారాన్ని ఇతర ఆహార పదార్థాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తుందని తెలిపారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం గత పాలకులు చేసిన తప్పిదాల వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తమ ప్రభుత్వం గాడిలో పెట్టడానికి





ప్రయ త్నిస్తుందని వెల్లడించారు. అందరూ రాజకీయాలకు అతీతంగా పార్టీలకతీతం గా తమ ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని భారీ కేకును ఎమ్మెల్యే కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు



యాదవ్, కొండాయి గూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, తహసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి. రవీందర్, ఏన్కూర్ సబ్ డివిజన్ పి ఆర్ డి ఈ కరుణాకర్ రెడ్డి, మండల పిఆర్ ఏఈ నునావత్ అశోక్, కాంట్రాక్టర్ రామల్ల రామమూర్తి, మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయక్, సిడిపిఓ ఎన్. దయామణి, ఎస్పై పి. శ్రీకాంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు లలితమ్మ, లక్ష్మి, కృష్ణకుమారి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, తోటకూరి శివయ్య, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, బొడ్డు లక్ష్మీనారా యణ, వల్లభనేని అశోక్, భానోత్ నర సింహ నాయక్, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, నల్లమోతు వెంకట నరస య్య, నాగండ్ల జగ్గయ్య, అంగన్వాడీ టీచర్లు, తల్లులు, గర్భిణీలు, పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా బాంధవుడు పొంగులేటి జన్మదిన వేడుకలు...



**కొణిజర్ల అక్టోబర్ 28 ప్రభాత వార్త :** తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ, గృహ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినం అక్టోబర్ 28ని పురస్కరించుకొని మంగళవారం కొణిజర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పండుగ వాతావరణంలో కేక్ కోసి తినిపించుకొని ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఇందులో భాగంగా పెద్దగోపతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, పొంగులేటి అభిమాని, ఊటుకూరు రంజిత్ ఆధ్వర్యంలో గ్రామానికి పలువురు కాంగ్రెస్ నాయకుల సహాయ సహకారాలతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ప్రజలు మెచ్చిన ప్రజా బాండవుడు పొంగులేటి జన్మదిన దినాన్ని జరుపుకోవడం ఆనందదాయకమని, ప్రజలు, దేవుని ఆశీస్సులతో కలకాలం వర్ధిల్లాలని కోరి ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల నాయకులు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# అర్వపల్లి, రామన్నగూడెం గ్రామంలో దొంగల హల్చల్ బంగారం చోరీ

**జాజిరెడ్డిగూడెం అక్టోబర్28(ప్రభాత వార్త )** జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం, అర్వపల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి నిద్రిస్తున్న ఇంటిలో దొంగలు 1గంట సమయంలో మేకల రాంబాబు ఇంటి ముందు గడియ తీసి బీరువాలో వున్న మూడు తులాల నెక్లెస్ తీసుకొని వేరే బీరువా తలుపులు పగులకొట్టడానికి ప్రయత్నించే క్రమంలో వారి భార్య కుమార్తె లేచి అరుస్తూ పట్టుకొనే క్రమంలో తప్పించికొని పారిపోయారు. ఒక వ్యక్తి ఇంటి లోపలి రాగ ఇంకొక వ్యక్తి ఇంటి బయట బైక్ తో ఉన్నట్లుఎదురుగా వున్న సీసీ కెమెరాలో రికార్డు అయింది. కానీ వాళ్ళు సీసీ కెమెరాలో పడకుండా చాలా జాగ్రత్త పడ్డారు. అదే రాత్రి రామన్నగూడెం గ్రామానికి చెందిన సక్కుబాయి ఇంటిలో రెండు తులాల బంగారం చోరీ జరిగింది. ఈ రెండు ఒకే బృందం చేసినట్లు అనుమానిస్తున్నారు. రాంబాబు అతని కుమార్తె వివాహం కొరకు లోన్ పెట్టుకొని బంగారు చేయించి ఇంటిలో పెట్టుకొంటే దొంగతనం జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనలో వున్నారు. ఏ విధంగానైనా దొంగలను పట్టుకొని బంగారం రికవరీ చేయాలని పోలీస్ వారిని కోరారు

# ఇంటిపేరు మార్చారంటూ మహిళ నిరసన

**హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 28: ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మంగళ వారం దొంతిరెడ్డి వెంకమ్మ తన ఇంటిపేరు తెలియకుండా మార్చారని బైఠాయించి ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలి టీ పరిధిలోని ఇంటి నెంబర్ 450 తన భర్త దివంగత దొంతిరెడ్డి సీతారాం రెడ్డి తండ్రి నర్సి రెడ్డి పేరున నమోదై ఉందని, 2019 లో నా భర్త సీతారాం రెడ్డి ఆ ఇంటిని వీలునామా దస్తావే జు ద్వారా తన పేరు రాశారని, 2022 అక్టోబర్ 26న తన భర్త మరణించ గా, తన అనుమతి లేకుండానే సదరు ఇంటిని నా చిన్నకోడలు దొంతిరెడ్డి లక్ష్మి పేరు మీద మున్సిపల్ అధికారులు ముడుపులు తీసుకుని పేరు మార్చి ఆమె పేరు రికార్డులలో నమోదు చేశారని దివంగత సీతారాం రెడ్డి భార్య వెంకమ్మ ఆరోపించారు. ఈ విషయంలో సమాచారం కొరకు 2025 జూలై 28న సమాచార హక్కు చట్టం (RTI) ద్వారా సంబంధిత సమాచారం కోరినా, నేటి వరకు సమాధానం ఇవ్వక పోవడంతో ఇబ్బంది పెడు తున్న విషయంలో న్యాయం కోసం నిరసనకు దిగినట్లు ఆమె తెలిపారు. మున్సిపల్ అధికారు ల అక్రమాలపై ఉన్నత అధికారు లు తగిన చర్యలు తీసుకోవాలని వెంకమ్మ డిమాండ్ చేశారు. ఈ విషయంలో మున్సిపల్ కమిషన ర్ కే శ్రీనివాసరెడ్డిని వివరణ కోర గా ఇంటి పేరు మార్చిన విషయం తన దృష్టికి రాలేదని ఫిర్యాదును పరిశీలించి విచారణ జరుపుతా మని తెలిపారు. సమాచార హ క్కు చట్టం నిబంధన క్రింద కోరిన సమాచారం అందిస్తామని అన్నా రు.

## కూసుమంచి ఎంఈవో గా రాయల వీరస్వామి

**కూసుమంచి, అక్టోబర్ 28 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండల విద్యాశాఖ అధికారిగా కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి మంగళవారం




బాధ్యతలు స్వీకరించారు. గత కొద్ది రోజుల క్రితం నర్సింహులగూడెం ఉపాధ్యాయుడు విద్యార్థులపై లైంగిక వేధింపుల విషయంలో అట్టి ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకునే విషయంలో నిరక్ష్యం వహించారని డీఈవో శ్రీజ నిన్నటి వరకు పనిచేసిన ఎంఈవో రామాచారిని బాధ్యతల నుంచి తప్పించారు. ఆయన స్థానంలో వీరస్వామి కి బాధ్యతలు ఇస్తూ డీఈవో ఉత్తర్వులను జారీ చేశారు.

## ఉద్యాన పంటలను పరిశీలించిన జిల్లా ఉద్యాన వన అధికారి

**కూసుమంచి, అక్టోబర్ 28 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండల పరిధిలో గల కూసుమంచి, గట్టుసింగారం



గ్రామాలలో ఉద్యాన పంటలైన అరటి, డ్రాగన్ ఫ్రూట్, అయిల్ పామ్ పంటలను జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ మంగళవారం సందర్శించారు. రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటల సాగు వివరాలను తెలుసుకున్నారు. అలాగే సాగులో మరిన్ని మెలుకువలను వివరించి, ఉద్యాన పంటల ద్వారా అధిక లాభాలను పొందవచ్చని సూచించారు. రైతులకు ఉద్యాన పంటల పట్ల గల ఆసక్తి, సాగు విధానం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్శనలో పాలేరు ఉద్యాన అధికారిణి పీ అపర్ణ, రైతులు గడ్డి సత్యనారాయణ రెడ్డి, చినుమోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమతంగా ఉండాలి

### ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడి

**నేలకొండపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

సీజనల్ వ్యాధులు పట్ల అప్రమతంగా ఉండాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. రాజేశ్వరపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం, భవిత కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించారు. రికార్డులను ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయులకు, అంగన్ వాడీ టీచర్ లకు ఆయన పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ వర్షాల నేపధ్యంలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. సీజనల్ వ్యాధులు రాకుండా పంచాయతీ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. పారిశుద్ధం పట్ల ఎప్పటికప్పుడు తగిన తీసుకోవాలని ఆయన చెప్పారు. అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పౌష్టికాహారంను అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్ లు తదితరులు పాల్గొన్నారు.




## సి.ఐ.టి.యు మహాసభలను జయప్రదం చేయండి

### సి.ఐ.టి.యు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు!!

**నేలకొండపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

వచ్చే నవంబర్ 4వ తేదీన నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగే




సి.ఐ.టి.యు 11వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లిలోని సి.ఐ.టి.యు కార్యాలయం నందు హమాలీ కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను!! తీసుకొచ్చి కార్మికుల జీవితాలను చిన్నబిన్నం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ల వల్ల పని గంటల భారం పెరగడంతో పాటు లేకుండా పని భద్రత లేకుండా పోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై, హక్కుల సాధనకై ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో హమాలి కార్మికులు చెరకు శ్రీను, నాగయ్య, వెంకన్న, రామారావు, వెంకటేశ్వర్లు, తిరుమలి, రవి, సాగర్, పుల్లయ్య, నవీన్ పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి:

### పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.శ్రీరమణి.

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 28(ప్రభాత వార్త)**

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి అని జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరమణి అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మేడిదపల్లి,గోనేతండా,రేఖ్యాతండా గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి రైతులు గాలి కుంటు టీకాలు వేయించకపోతే పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గి,పునరుత్పత్తి శక్తి సామర్థం తగ్గుతుందన్నారు.గాలి కుంటు వైరస్ ద్వారా వ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుందని,అందువల్ల నాలుగు నెలల వయసు దాటిన దూడలకు, పశువులకు ఏడాదికి రెండు సార్లు వ్యాధి నిరోధక టీకాలు కచ్చితంగా వేయించాలని తెలిపారు.ఈ టీకాల కార్యక్రమం నవంబర్ 13 వరకు కొనసాగుతుందని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.అనంతరం సుబ్లేడు ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డా.షేక్ జానీ,సిబ్బంది అక్బర్ పాషా,విజయరావ్,రంగారావు, గోపాలమిత్ర నారాయణ,వీరబాబు,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



## నూతన విద్యాధికారి వీరస్వామిని మర్యాద పూర్వకంగా కలిసిన కరెస్పాండెట్లు

**కూసుమంచి, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాయల వీరాస్వామిని మంగళవారంప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్స్




మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి చేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకి సంబంధించిన యూ డైస్ ప్లస్,ఆపార్ డేటా ఎంట్రీ వివరాలను ఎప్పటికప్పుడు నవీకరణ చేసి సహకరిస్తామని ఆయనకి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు చందన స్కూల్ బి.నాగార్జున, ప్రగతి విద్యాలయం కే.సీతారాములు, విద్యావికాస్ విద్యానికేతన్ దార చంద్రశేఖర్,విజన్ స్కూల్ ఎండీ అజ్జు ( అజహరుద్దీన్ ) తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 28:**

మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పొంగులేటి జన్మదిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చావా వెంకట రామారావు, అల్లాడి లింగారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముత్తినేని నర్సింహారావు, గోపి, నాగేంద్రబాబు, శివ, అశోక్, సాయి, గణేష్, చెంగల నగేష్, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టోకెన్ల పేరుతో ఇసుక అడ్డగోలు రవాణా..!

### - పోచన్నపేటలో ఇసుకట్రాక్టర్ల అడ్డగింత

### - పగలు టోకెన్లు.. రాత్రిళ్లు అక్రమ రవాణా..!!

**బచ్చన్నపేట, అక్టోబరు 28 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట రైతులు సాగు చేసుకుంటున్న భూముల కింద ఇసుక రవాణా చేయడంపై గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అడ్డగోలుగా పగలు, రాత్రి అనేతేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక రవాణా చేస్తూ, రైతుల భూముల నుండి ట్రాక్టర్లు విచ్చలవిడిగా రవాణా చేయడమే గాక, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కొంతమంది పక్క ఊర్లకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్నారు. మండలంలోని ఇతర గ్రామాలకు కూడా ఇసుక తరలించొచ్చు అని మండల రెవెన్యూ అధికారులు టోకెన్లు ఇవ్వడం సరికాదని, కొంతమంది టోకెన్ల పేరుతో అక్రమ రవాణా చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని, ఇసుక రావాణకు అధికారులు రైతులకు ఇబ్బంది లేకుండా పంట పొలాలు లేనిచోట పరిశీలించాలని రైతులు ఆగ్రహం వ్యక్తంచేసి ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వంశీ కృష్ణ ఘటన స్థలానికి వచ్చి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పడంతో పాటు టోకెన్‌కు రెండు ట్రిప్పులు మాత్రమే రవాణా చేయాలని, అడ్డగోలుగా తరలిస్తే కఠిన చర్యలుంటాయని అన్నారు.

# మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేకు రోడ్లు కనబడడం లేదా?

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ**

**ఇల్లందు రూరల్, అక్టోబర్, 28 ప్రభాతవార్త :**

జిల్లాలోని ముగ్గురు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యలకు ప్రమాదకరంగా గుంతలు పట్టిన రోడ్డు కనిపించడం లేదా అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ ప్రశ్నించారు. మంగళవారం ఇల్లందు ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి లలితపురం రోడ్డు వద్ద గుంతలు పడి అసౌకర్యంగా తయారైన రోడ్డును సిపిఎం మండల కమిటీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నారని ప్రయాణికులు ప్రయాణించే రోడ్డు అధ్వానంగా తయారైన మరమ్మత్తులు చేయించడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. ఇప్పటికే చీకటిలో వాహనదారులు రోడ్డులో పడిన గుంతలతో అనేక ప్రమాదాలు గురయ్యారని



ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ప్రజల నుండి తీవ్ర నిరసన, అసహనాలు వ్యక్తమవుతున్నాయన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య గుంతలు పడిన రోడ్డును పూడ్చివేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రెవెన్యూ ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, మదారపు వెంకటేశ్వర్లు, కోడం బోస్, ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన దిండిగాల

**ఇల్లందు, అక్టోబర్, 28 ప్రభాతవార్త :**

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ పరామర్శించారు. మంగళవారం హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మృతి చెందారు. సిద్దిపేటలోని కోకాపేట క్రిన్స్ విల్లాస్ లోని హరీష్ రావు నివాసంలో ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి హరీష్ రావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దిండిగాల మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ హయంలో రాష్ట్ర



మంత్రిగా హరీష్ రావు ప్రజలకు ఎనలేని సేవలందించారన్నారు. తనకు ఏ సమస్య వచ్చి కలిసిన హరీష్ రావు సంపూర్ణ సహకారం అందించేవా రన్నారు. దేవుడు వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** పేద ప్రజల ఆశాజ్యోతి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు కార్యకర్తల్లో జోష్ నింపింది. మంగళవారం పట్టణంలో పి ఎస్ ఆర్ అభిమానుల నడుమ భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవు నూరి గణేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా ప్రజలకు మరింత సేవ చేసేందుకు దేవుడు ఆయురారోగ్యాలు కల్పించాలని ఆ దేవుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడూరు రాజీవ్ సింగ్ ,నాగేశ్వరరావు, సింగ్ రమేష్, డాక్టర్ సత్యనారాయణ, గట్ల అశోక్ ,ఎర్రబెల్లి రాజశేఖర్, సాధన పల్లి క్రాంతి, రవికుమార్ ,వడ్డేపల్లి భాస్కర్, సతీష్ కుమార్, పాషా, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ పాలనకు బిజెపి వ్యతిరేకం..

**- తెలంగాణలో ఎగిరేది బిజెపి జెండానే..**

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

బిజెపి కుటుంబ పాలన వ్యతిరేకిస్తుందని అందులో భాగంగానే కాంగ్రెస్ బిఆర్ఎస్ దేశంలోని ఇతర ప్రాంతీయ పార్టీలన్నింటినీ వ్యతిరేకిస్తూ కార్యకర్తలే పార్టీ నాయకులుగా వ్యవహరించే ఏకైక పార్టీ బిజెపిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం గోవింద్ సెంటర్లోని పెన్షనర్స్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, బిజెపి పార్టీ పనితీరు , ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న దేశాభివృద్ధి ని చూసి కామేపల్లి కి చెందిన, ఆస్ట్రేలియాలో ఉంటున్న మోహన్ నాయక్ పలువురు యువతతో బిజెపి పార్టీలో చేరడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. యువత రాజకీయాల్లోకి రావడం అభినందనీయమని అందులో బీజేపీని నమ్మి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు పార్టీలో చేయడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. అతి తక్కువ కాలంలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం ఏదైనా ఉంటే తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు మరికొద్ది రోజుల్లో జరిగే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి విజయ ఢంక మోగించనుందని ఇదే తరహా ఉత్సాహం ప్రోత్సాహంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బీజేపీ నియోజకవర్గ నాయకులు గోపీనాథ్ మురళి పట్టణ మహిళా బిజెపి అధ్యక్షురాలు సుచిత్ర భాయ్, బట్టు రమేష్, మహేష్, శివకుమార్ కండెల్వాల్, వెంకటేశ్వర్లు శాసనాలు రామయ్య రజిత్ కుమార్ కోరి సందీప్ పవన్



# సింగరేణి జాబ్ మేళాలతో 23,650 మందికి ఉద్యోగాలు


**- విజయవంతంగా మెగా జాబ్ మేళా కార్యక్రమాలు**

**- ప్రభుత్వ చొరవకు యువత హర్షం**

**- ప్రభుత్వ సంకల్పం**

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

సింగరేణి సౌజన్యంతో ఘనంగా ఏర్పాట్లు ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు 7 పట్టణాల్లో భారీ జాబ్ మేళా కార్యక్రమాలు పాల్గొన్న 66,965 మంది నిరుద్యోగ యువజక ఉత్సవంగా, ఉత్సాహంగా కొనసాగుతున్న జాబ్ మేళాలుసింగరేణి భవన్, అక్టోబర్ 28, 2025ఉద్యోగం ప్రతీ నిరుద్యోగి స్వప్నం! తగిన విద్యార్హతలు ఉన్నా, హైదరాబాద్ నగరంలో కంపెనీల చుట్టూ తిరిగినా ఉద్యోగం లభిస్తుందన్న హామీ ఉండదు.అలాంటి పరిస్థితుల్లో, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల యువత ముంగిటకే హైదరాబాద్లోని ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి, వారి అర్హతలకు తగిన ఉద్యోగాలను ఎంచుకునే అరుదైన అవకాశాన్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కల్పిస్తోంది.నిరుద్యోగుల ముఖాలపై వెలుగులు నింపుతూ, సింగరేణి గత ఆరు నెలలుగా మెగా ఉద్యోగ మేళాల రూపంలో ఒక బృహత్తర యజ్ఞాన్ని నిర్విరామంగా కొనసాగిస్తోంది. దాదాపు24 వేల మంది యువతకు కొలువులను కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపింది.రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి చిరు తోడ్పాటు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పం... మెగా జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణ ద్వారా కార్యరూపం దాల్చి విజయవంతంగా నడుస్తోంది. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆలోచనలతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో గత ఆరు నెలల కాలంలో 7 పట్టణాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమాలలో 66,965 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా, వీరిలో 23,650 మందికి ఉద్యోగాలు లభించడం విశేషం. ఇంత భారీ ఎత్తున జాబ్ మేళాలు నిర్వహించడం, పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడం బహుశా ఇదే ప్రథమం. ఏడవ తరగతి మొదలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు గల వారితో పాటు, టెక్నికల్, మెడికల్, పారామెడికల్ తదితర అన్ని విద్యార్హతలు గల వారికి ఇక్కడ తమ అర్హతలకు తగిన ఉద్యోగాన్ని ఎంచుకునే అవకాశం దక్కింది. హైదరాబాద్ ప్రాంతం నుండి ఒక్కొక్క జాబ్ మేళా కార్యక్రమంలో 100 నుండి 250 వరకు పలు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు పాల్గొని యువతకు ఉద్యోగ



అవకాశాలు కల్పించాయి. మైకుల ద్వారా, పోస్టర్ల ద్వారా, కరపత్రాల ద్వారా, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడంతో ఈ జాబ్ మేళా కార్యక్రమాలు మారుమూల గ్రామాలు, పట్టణాల్లో ఉన్న యువతను విశేషంగా ఆకర్షించాయి. యువతీ యువకులు వేలాదిగా తరలి రావడంతో పట్టణ ప్రాంతాలు ఒక ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారని జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువత, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రశంసలు కురిపించారు. మంత్రులు, ప్రజాప్రతినిధుల చొరవతో భారీగా విజయవంతం. ఈ జాబ్ మేళా కార్యక్రమాలను సంబంధిత ఏరియాల మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. దీంతో ఈ కార్యక్రమాల నిర్వహణ గురించి ప్రతీ గ్రామంలో విస్తృత ప్రచారం జరిగింది. వారు విస్తృతంగా నిర్వహించిన ప్రచారం వల్ల పెద్ద సంఖ్యలో యువత ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమాలను ఏప్రిల్ 21వ తేదీన మధిర నుంచి ప్రారంభించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు సారథ్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో 5,000 మంది పాల్గొనగా 2,300 మందికి ఉద్యోగాలు లభించాయి. అదే నెల 27వ తేదీన భూపాలపల్లిలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సారథ్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 3,500 మంది పాల్గొనగా 2,000 మందికి ఉద్యోగాలు లభించాయి. మే 18వ తేదీన గోదావరిఖనిలో నిర్వహించిన జాబ్ మేళాలో 5,100 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 3,029 మందికి ఉద్యోగాలు లభించాయి. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాలరావు, సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మే 24వ తేదీన వైరా పట్టణంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో భారీగా నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 12,000 మందికి పైగా పాల్గొనగా 4,041 మందికి ఉద్యోగాలు లభించాయి. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే



మాలోత్ రాందాస్ నాయక్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, తదితరులు పాల్గొన్నారు. కాగా అక్టోబర్ 25వ తేదీన రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మాత్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్ నగర్ లో నిర్వహించిన అతి పెద్ద జాబ్ మేళా కార్యక్రమంలో 20,500 మంది యువత పాల్గొన్నారు. వీరిలో 4,574 మందికి ఉద్యోగాలు లభించాయి. అలాగే 26 వ తేదీ ఆదివారం ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మొత్తం 14,318 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా వీరిలో 4,611 మందికి ఉద్యోగాలు లభించాయి. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి రాగమయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అదే రోజు బెల్లంపల్లిలో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే శ్రీ గడ్డం వినోద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 6,547 మందికి పైగా నిరుద్యోగ యువత ఈ కార్యక్రమానికి తరలివచ్చారు కాగా 3,095 మందికి ఇక్కడ ఉద్యోగాలు లభించాయి.సింగరేణి ఏర్పాట్లపై సర్వత్రా హర్షం ..సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ఈ భారీ మెగా జాబ్ మేళా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించింది. స్టాల్స్ ఏర్పాటు, ప్రచారం, భోజనం, హైదరాబాద్ నుంచి విచ్చేసిన ప్రైవేటు కంపెనీల ప్రతినిధులకు సౌకర్యాలు, మంచినీటి వసతి, సింగరేణి అధికారులు ,ఉద్యోగులు, సింగరేణి సెక్యూరిటీ మరియు రెస్క్యూ విభాగం వారి సేవలను ప్రజా ప్రతినిధులు, హాజరైన నిరుద్యోగ యువత ప్రత్యేకించి కొనియాడారు.సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా సింగరేణి ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో నిర్వహించే సామాజిక బాధ్యత కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ తెలిపారు. ప్రత్యేకంగా ఉద్యోగ మేళాలకు సంస్థ సంపూర్ణ సహకారం అందించనుందని, ఈ ద్వారా స్థానిక యువతకు, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి తన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, ఆసిఫాబాద్ తదితర ప్రాంతాల్లో మెగా ఉద్యోగ మేళాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

# రోడ్లపై వాహనాలు నిలిపి ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

**- నిషేధిత పొగాకు అమ్మకంపై పలు దుకాణాలో ముమ్మర తనిఖీలు నిర్వహించిన టేకులపల్లి ఎస్సై రాజేందర్**

టేకులపల్లి ప్రభాతవార్త:



టేకులపల్లి బోడు రోడ్ సెంటర్ లోని దుకాణాల ముందు వాహనాలు నిలిపి ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని ఉదయం సాయంత్రం వ్యాపార సముదాయాల ముందు వాహనాలు భారీగా నిలిపి ఉంచడం వలన ప్రజలకు కొయ్యగూడెం ఓసి నుంచి వచ్చే భారీ వాహనాలు ట్రాఫిక్ లో చిక్కుకొని తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయని. ప్రజలకు ఇబ్బంది



కలిగించకూడదని వ్యాపారస్తులకు టేకులపల్లి ఎస్సై అలకుంట రాజేందర్ సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టేకులపల్లి మండల కేంద్రంలోని పలు హోల్ సేల్ కిరాణం, బడ్డీ దుకాణాలలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాలలో నిషేధిత పొగాకు ఉత్పత్తులనుఅమ్మే అవకాశం ఉన్నందువలన ముందస్తు జాగ్రత్తగా పాన్ షాపులను,పలు హోల్సేల్ కిరాణాలను, దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ... షాప్ లలో గుట్కా,తంబాకు,కైని ఉత్పత్తులను వినియోగించకూడదని హెచ్చరించారు. గంజాయి, గుట్కా,తంబాకు, పాన్ మసాలా అలాంటివన్నీ మనిషి జీవితాన్ని అంధకారంలోనికి నెట్టి వేస్తుందని అన్నారు. ఇది తెలుసుకుంటే మీ కుటుంబంతో హాయిగా ఉండొచ్చని అన్నారు. పలు నిర్మానుష ప్రదేశాలలో తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. గంజాయి, గుట్కా మత్తు పదార్థాలకుయువత యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాపార సముదాయాల్లో విస్తృత తనిఖీ నిర్వహించిన బోడు ఎస్సై శ్రీనివాసరెడ్డి

టేకులపల్లి,అక్టోబర్ 28, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశానుసారం టేకులపల్లి మండలం బోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో గుట్కా, తంబాకు,పాన్ మసా,లా ఖైని వంటి నిషేదిక పొగాకు ఉత్పత్తులను అమ్మే అవకాశం ఉండడంతో దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. నిషేధిత ఉత్పత్తులను అమ్మకూడదని దుకాణదారులను సూచించారు. యువత నిషేధిత పొగాకు ఉత్పత్తులకు బానిస కావద్దని బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవొద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో బోడు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




# వలస గ్రామంలో హెల్త్ క్యాంపు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వలస ఆదివాసీ గ్రామం విప్పలగుంపులో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో ప్రజలకు వైద్య పరీక్షలు చేసి జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, కృష్ణ, సుజాత, కౌసల్య, ప్రియా భారతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు..

సత్తుపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త:

త్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారంరాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , మండలం కాంగ్రెస్ నాయుకులతో కలిసి కేక్ కట్ చేశారు..అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతు రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు



గాదె చెన్నకేశవరావు, శివా వేణు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ తోట సుజలరాణి , కాంగ్రెస్ నాయుకులు, తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థినిలకు బ్యాగులు వితరణ

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :

జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలంలోని విద్యార్థినులకు యూత్ ఫర్ సేవ హైదరాబాద్ ద్వారా 50 బ్యాగులను మంగళవారం వితరణ చేశారు.జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు యూత్ ఫర్ సేవా ,నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారు ఈరోజు విద్యార్థులకు 50 బ్యాగులను గత సంవత్సఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మరియు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. రమ మాట్లాడుతూ యూత్ ఫర్ సేవ గత మూడు సంవత్సరాలుగా పాఠశాలలో వివిధ రకాల సేవా కార్యక్రమాలను చేస్తున్నారని విద్యార్థులకు వారి సహకారము మరువరానిదని, రూ.20వేలు విలువచేసే బ్యాగులు 50 మంది విద్యార్థులకు వితరణ అభినందనీయమని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని వారు కూడా భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవ సభ్యులు వందన,నరేష్,పద్మ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అభివృద్ధికి ఆమడ దూరంలో సుందరయ్య కాలనీ....

**- సుందరయ్య కాలనీని ఐటిడిఏ పీ.ఓ దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి: సిపిఎం**

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:



ఐటీడీఏ కు కూతవేటు దూరంలో గిరిజన ప్రజలు అత్యధికంగా నివాసం ఉండే సుందరయ్య కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని, ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసి సమస్యల వలయంలో చిక్కుకున్నదని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యురాలు, మాజీ వార్డు మెంబర్ సున్నం గంగ లు అన్నారు. సిపిఎం మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సుందరయ్య కాలనీలో స్థానిక సమస్యలపై అధ్యయన యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా క్రితం ఏర్పడిన సుందరయ్య కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని, రోడ్లు డ్రైన్లు, కరెంటుస్తంభాలు, తదితర సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య , సిపిఎం మాజీ వార్డు మెంబర్ సున్నం గంగ నిధులతో వేసిన రోడ్లు తప్ప ఆ తరువాత ఈ ప్రాంతంలో గ్రామపంచాయతీ నిధులు కేటాయించలేదని విమర్శించారు. సుందరయ్య కాలనీలో గిరిజనులు అత్యధిక మంది నివాసం ఉంటున్నారని ఐటిడిఏ కి కూత వేటు దూరంలో ఉన్న అభివృద్ధికి నోచుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఫార్మేషన్ రోడ్లు లేక వర్షానికి బురదలో నడవడం కూడా ఇబ్బంది అవుతుందని తక్షణమే ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల ద్వారా ఫార్మేషన్ రోడ్లు నిర్మించాలని కోరారు. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న ఐటీడీఏ పీవో ఈ కాలనీ పై ప్రత్యేక దృష్టి సారించి,నిధులు వెచ్చించి మోడల్ కాలనీగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 31న గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్ పార్టీ సభ్యులు ఏ లక్ష్మీ మ్నారాయణ, సక్కుబాయి, నాగమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ లపై విస్తృత తనిఖీలు

**- తనిఖీలు చేసిన హైదరాబాద్ క్వాలిటీ డిపార్ట్మెంట్ ఆడిటర్ వెంకటేశ్వర్లు**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



108 అంబులెన్స్ జీవీకే కంపెనీ క్వాలిటీ డిపార్ట్మెంట్ ఆడిటర్ వెంకటేశ్వర్లు భద్రాచలం, పరిసర ప్రాంత అంబులెన్సులను తనిఖీ చేశారు. భద్రాచలం, బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు, జానంపేట, దుమ్ముగూడెం, చర్ల 108 వాహనాలు మరియు 102 అమ్మ ఒడి వాహనాల స్థితిగతులను వాటిలో ఉండే పరికరాల పరిస్థితులను, అందులో పని చేసే ఉద్యోగస్తులు విధి విధానాల గురించి పూర్తిగా తనిఖీలు నిర్వహించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, 108 అంబులెన్స్ సేవలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఏదైనా సమస్యలు వస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈఎంఈ మనోహరా చారి, 108, 102 అంబులెన్సుల సిబ్బంది పాల్గొన్నారు.